జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



విజయవాడ నగరంలో రాఘవయ్య పార్క్ వద్ద గల మన ఆఫీస్ లో స్నేహా గ్రూప్ సభ్యులకు సమావేశాలు నిర్వహించుకునేందుకు 40 మంది వరకు అవకాశం కల్పించబడును.

వివరాలకు సంప్రదించండి
9000621111, 9440137451
76600 27670, 9908991763



సంపుటి 15 సంచిక 286 విశాఖపట్నం | శుక్రవారం 01 జులై 2022 | 8 పేజీలు | వెల : 5.00




# చిరంజీవి మళ్లీ రాజకీయాల్లోకి వచ్చేనా..!

## బిజెపి మాస్టర్ ప్లాన్

మెగాస్టార్ చిరంజీవి పలు సినీ ప్రాజెక్టులతో బిజీ బిజీగా గడుపుతున్నారు. కాగా ప్రధాని మోడీ జూలై 4న భీమవరంలో జరిగే విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి ఉత్సవాలను ప్రారంభించనున్నారు. ఈ వేడుకలో పాల్గొనాలని చిరంజీవికి ఆహ్వానం వచ్చింది. కేంద్ర పర్యాటక శాఖ మంత్రి హోదాలో కిషన్ రెడ్డి పంపించారు. కాగా మెగాస్టార్ మోడీని కలిసి పాలు పంచుకునే తొలి వేదిక ఇదే అవుతుంది . ఈ సందర్భంగా మోడీ ఎలాగూ మెగాస్టార్ తో మాట్లాడుతారు. అలా మెల్లగా ముగ్గులోకి దింపి ఏపీ బీజేపీకి అతి పెద్ద అండగా చిరంజీవిని చేసుకోవాలని బీజేపీ చూస్తోందని కథనాలు వినిపిస్తున్నాయి. చిరంజీవి కనుక తమతో కలసివస్తే కచ్చితంగా తమ్ముడు పవన్ కళ్యాణ్ ఆయన జనసేనతో కూడా తోడు ఉంటుంది కాబట్టి ఏపీలో బలమైన రాజకీయ శక్తిగా అవతరించవచ్చు అన్నదే బీజేపీ మాస్టర్ ప్లాన్. అల్లూరి 125వ జయంతి అంటే కచ్చితంగా మెగాస్టార్ వస్తారు. ఎందుకంటే ఒక దేశ భక్తుడి కార్యక్రమంలో పాల్గొనడం విధిగానే భావిస్తారు. ఇక ప్రధాని మోడీ వంటి వారి నుంచి ఆహ్వానం కాబట్టి దాన్ని గౌరవంగా స్వీకరిస్తారు . అయితే రాజకీయాల విషయం వస్తే మాత్రం నో అని చిరంజీవి సున్నితంగా తిరస్కరిస్తారు అనే అంటున్నారు సినీ వర్గాల వారు. ఆయన రాజకీయాల మీద పూర్తిగా అనాసక్తిగా ఉంటున్నారు. ఆయన కనుక తలచుకుంటే జనసేనలోనే ముఖ్య భూమిక పోషించేవారు .

ఈ చిన్న లాజిక్ ని మరచి ఎవరి ఆశలు వారివి అన్నట్లుగా అంతా ప్రయత్నం చేస్తున్నారు. తనకు ఇష్టం లేని రంగానికి తాను వద్దు అనుకున్న దానిలోకి చిరంజీవిని ఆహ్వానించడం ద్వారా వారు తప్పు చేస్తున్నారా ఒప్పు చేస్తున్నారా అన్నది పక్కన పెడితే మెగాస్టార్ ని మాత్రం ఇబ్బంది పెడుతున్నారు అనే అనుకోవాలి. ఈ జన్మ సినిమాలకే తాను అంకితం అని చిరంజీవి భావిస్తున్నారు. సో ఆయన మోడీ సభలో కనిపించినా రాజకీయ రీ ఎంట్రీ ఉంటుందని ఎవరూ అనుకోవడానికి అసలు వీలు లేదు అనే అంటున్నారు. చూడాలి మరి బీజేపీ మ్యాజిక్ చిరంజీవి మీద ఎలా పనిచేస్తుందో ఏమిటో. ప్రజారాజ్యం పార్టీని పెట్టి రెండు ధీటైన పార్టీల మధ్య పోటీకి నిలబడి డెబ్బై లక్షల ఓట్లు 18 ఎమ్మెల్యే సీట్లు సాధించి 18 శాతానికి పైగా ఓటు బ్యాంక్ ని తెచ్చుకున్న చిరంజీవి సామాన్యుడు కాదు అని బీజేపీ భావిస్తోంది. ఆయనకు సరైన రాజకీయ వ్యూహాలు లేకపోవడం వల్ల ఓటమి పాలు అయ్యారు తప్ప ఆయన పవర్ కి లోటు లేదని ఇక ఆయన అండ ఉంటే బీజేపీ లాంటి పార్టీలకు రాజకీయం ఏపీలో చేయడం చాలా ఈజీ అని కూడా తలపిస్తుంది. మరి ఏమవుతుందో చూడాలి.

# మళ్లీ ఆర్టీసీ బాదుడు



అమరావతి,ప్రజాపాలన ప్రతినిధి: ఏపీఎస్ఆర్టీసీ బస్సు చార్జీలను పెంచింది. పెరిగిన టికెట్ ధరలు రేపటి నుంచే అమల్లోకి వస్తాయి. డీజిల్ సెస్ పెంపుతో బస్సు చార్జీలను పెంచక తప్పడం లేదని ఆర్టీసీ ఎండీ తిరుమలరావు పేర్కొన్నారు. అయితే సీటీ బస్సులకు మినహాయింపు ఇస్తున్నామన్నారు. పల్లె వెలుగు, ఆర్డినరీ సర్వీసుల్లో అదనంగా రూ. 2, ఎక్స్‌ప్రెస్, డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సుల్లో రూ. 5, ఏసీ బస్సుల్లో రూ. 10 అదనంగా పెంచుతున్నామన్నారు. ఇప్పటికే జగన్ ప్రభుత్వం పలు రకాల పన్నులతో జనాన్ని బాదేస్తుంది. చెత్తపన్ను వసూలు చేస్తున్నారు. ఇటీవల విద్యుత్ చార్జీలను పెంచారు.

బాదుడు ఇలా..పల్లెవెలుగు బస్సుల్లో మినిమమ్ డీజిల్ సెస్ రూ. 10

ఆల్ట్రా పల్లెవెలుగు బస్సుల్లో మినిమమ్ డీజిల్ సెస్ రూ. 10ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మినిమమ్ డీజిల్ సెస్ రూ. 20ఆల్ట్రా డీలక్స్ బస్సుల్లో మినిమమ్ డీజిల్ సెస్ రూ. 25సూపర్ లక్సరీ బస్సుల్లో మినిమమ్ డీజిల్ సెస్ రూ. 40 ఇంద్రా బస్సుల్లో మినిమమ్ డీజిల్ సెస్ రూ. 50గరుడ బస్సుల్లో మినిమమ్ డీజిల్ సెస్ రూ. 50అమరావతి బస్సుల్లో మినిమమ్ డీజిల్ సెస్ రూ. 50డాల్ఫిన్ క్రూజ్‌బస్సుల్లో మినిమమ్ డీజిల్ సెస్ రూ. 50నైట్ రైడర్ బస్సుల్లో మినిమమ్ డీజిల్ సెస్ రూ. 50నైట్ రైడర్ బెర్త్ బస్సుల్లో మినిమమ్ డీజిల్ సెస్ రూ. 80వెన్నెల స్లీపర్ బస్సుల్లో మినిమమ్ డీజిల్ సెస్ రూ. 80మెట్రో లక్సరీ బస్సుల్లో మినిమమ్ డీజిల్ సెస్ రూ. 5035 నుంచి 60 కిలో మీటర్లకు 5 రూపాయలు పెంపు

పల్లెవెలుగుల్లో పెంపు ఇలా35 నుంచి 60 కిలో మీటర్లకు 5 రూపాయలు పెంపు65 నుంచి 70 కిలో మీటర్లకు 10 రూపాయలు పెంపు75 నుంచి 95 కిలో మీటర్లకు 15 రూపాయలు పెంపు100 నుంచి 120 కిలో మీటర్లకు 20 రూపాయలు పెంపు

ఎక్స్‌ప్రెస్ 0 నుంచి 30 వరకూ ఎలాంటి పెంపు లేదు31 నుంచి 65 కిలో మీటర్లకు 5 రూపాయలు పెంపు66 నుంచి 85 కిలో మీటర్లకు 10 రూపాయలు పెంపు86 నుంచి 125 కిలో మీటర్లకు 15 రూపాయలు పెంపు126 నుంచి 145 కిలో మీటర్లకు 20 రూపాయలు పెంపు146 నుంచి 165 కిలో మీటర్లకు 25 రూపాయలు పెంపు166 నుంచి 200 కిలో మీటర్లకు 30 రూపాయలు పెంపు201 నుంచి 220 కిలో మీటర్లకు 35 రూపాయలు పెంపు221 నుంచి 240 కిలో మీటర్లకు 40 రూపాయలు పెంపు

# మహారాష్ట్ర సీఎంగా ఏక్ నాథ్ షిండే

మహారాష్ట్ర, ప్రజాపాలన ప్రతినిధి: మహారాష్ట్ర సీఎంగా ఏక్ నాథ్ షిండే ప్రమాణస్వీకారం చేశారు. ఆయనతో గవర్నర్ సీఎంగా ప్రమాణస్వీకారాన్ని చేయించారు. కాగా ఒక్కోసారి ఊహించనివి జరుగుతుంటాయి ప్రతి ఒక్కరి లైఫ్ లో.. ఇప్పుడదే జరిగింది ఏక్ నాథ్ షిండే విషయంలో. మహారాష్ట్రలోని ఎక్కడో మారుమూలపల్లెలో నిరుపేద మరాఠా కుటుంబంలో జన్మించారు షిండే. జీవనోపాధి కోసం కుటుంబం థానేకు తరలిరాగా%ా% బాల్యమంతా కష్టాలతోనే కొనసాగించారు. మహారాష్ట్రలోని సతారా జిల్లా జవాలీ తాలూకాలోని ఓ గ్రామంలో మరాఠా కుటుంబంలో 1964 ఫిబ్రవరి 9న షిండే జన్మించారు. ఆ కుటుంబం తమ జీవనోపాధి కోసం షిండే చిన్నగా ఉన్నప్పుడే థానేకు వలస వచ్చింది. ఈ క్రమంలో బాల్ థాకరే ఉపన్యాసాలకు ఆకర్షితుడైన షిండే 1980లో శివసేనలో ప్రాథమిక సభ్యత్వం తీసుకున్నారు. పార్టీలో చురుకైన కార్యకర్తగా గుర్తింపు తెచ్చుకున్నారు. శివసేన థానే నగర కమిటీ అధ్యక్షుడు ఆనంద్ దిఘేకు ముఖ్య అనుచరుడిగా మారిపోయారు. 1997లో థానే నగరపాలక సంస్థకు జరిగిన ఎన్నికల్లో శివసేన తరపున కార్పొరేటర్‌గా విజయం సాధించారు. రాజకీయాల్లో దూసుకుపోతున్న సమయంలోనే షిండేకు పెద్ద కష్టమే వచ్చి పడింది. 2000 జూన్ 2న షిండే స్వగ్రామానికి వెళ్లిన ఆయన ఇద్దరు కుమారులు దీపేశ్(11), శుభద (7) బోటు షికారుకు వెళ్లారు. వారెక్కిన బోటు బోల్తా కొట్టడంతో నీటిలో మునిగి వారిద్దరూ చనిపోయారు. ఈ షాక్‌తో షిండే డిప్రెషన్‌లోకి వెళ్లిపోయారు. నెలల తరబడి బయటకే రాలేకపోయారు. ఈ క్రమంలో ఆనంద్ దిఘే ఆయనను డిప్రెషన్ నుంచి బయటపడేలా చేశారు. ఆ మరుసటి ఏడాది 2001లో ఆనంద్ దిఘే మరణంతో ఖాళీ అయిన థానే శివసేన అధ్యక్ష బాధ్యతలను షిండే చేపట్టారు. షిండేకు మొత్తం ముగ్గురు కుమారులు కాగా మూడో కుమారుడు శ్రీకాంత్ షిండే మెడిసిన్ చదివారు. శ్రీకాంత్ కూడా తండ్రి బాటలోనే నడిచి కల్యాణ్ లోక్ సభ స్థానం నుంచి 2014లో ఎంపీగా ఎన్నికయ్యారు.



2019 ఎన్నికల్లో మరోమారు అదే నియోజకవర్గం నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. 2004లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో థానే పరిధిలోని కొప్రి పచ్‌పకడీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి శివసేన తరఫున బరిలోకి దిగిన షిండే తొలి సారి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆపై షిండే ఇక వెనుదిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. కొప్రి నుంచే ఆయన వరుసగా 4 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. మొన్నటి వరకు ఉద్ధవ్ థాకరే కేబినెట్‌లో పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేశారు. అంతకుముందు దేవేంద్ర ఫడ్నవీస్ కేబినెట్‌లోనూ షిండే పూర్తి కాలం మంత్రిగా పనిచేశారు. తాజాగా మహారాష్ట్ర సీఎంగా షిండే గురువారం రాత్రి పదవీ ప్రమాణం చేశారు. ఇలా షిండే జీవితంలో ఎన్నో మలుపులు చోటు చేసుకున్నాయి.

## హై ఓల్టేజ్ విద్యుత్ తగిలి ఆటో దగ్ధం..

### 10మంది సజీవ దహనం



అనంతపురం, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ సత్యసాయి జిల్లాలో ఘోరం జరిగింది. ప్రయాణికులతో వెళ్తున్న ఆటోకి హై ఓల్టేజ్ వైర్లు తాకడంతో కాలి బూడిదయ్యింది. ఇందులో ప్రయాణిస్తున్న 10మంది సజీవ దహనమయ్యారు. ఈ ఘటన తాడిమర్రి మండలంలో గురువారం ఉదయం జరిగింది..

(మిగతా 2లో..)

## అల్లూరి జయంతి వేడుకలకి చంద్రబాబుకి ఆహ్వానం పలికిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి .. అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకలకి హాజరుకావాలని టిడిపి అధినేత చంద్రబాబునాయుడికి ఆహ్వానం పంపారు. జూలై 4న భీమవరంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 125 జయంతి వేడుకలు జరగనున్నాయి.

(మిగతా 2లో..)

# కక్ష్యలోకి చేరిన మూడు విదేశీ ఉపగ్రహాలు..

## 19 నిమిషాల్లో పూర్తైన ప్రయోగం

శ్రీహరికోట ప్రజాపాలన ప్రతినిధి: భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) పీఎస్ఎల్వీ 55వ ప్రయోగాన్ని విజయవంతంగా చేపట్టింది. ఇస్రో వాణిజ్య విభాగం న్యూ స్పేస్ ఇండియ లిమిటెడ్ ద్వారా పూర్తి వాణిజ్య పరంగా నిర్వహించిన ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించి ఇస్రో నమ్మకాన్ని పీఎస్ఎల్వీ మరోసారి నిజం చేసింది. ఈ ప్రయోగం ద్వారా రోదసిలోకి సింగపూర్కు చెందిన 365 కిలోల బరువు కలిగిన డీఎస్–ఈఓ, రిపబ్లిక్ ఆఫ్ కొరియాలోని స్టారెక్ ఇనిషియేటివ్ శాస్త్ర వేత్తలు తయారు చేసిన 155 కిలోల బరువు కలిగిన న్యూసార్, నాన్యాంగ్ టెక్నాలజికల్ యూనివర్సిటీ రూపొందించిన 2.8 కిలోల బరువు కలిగిన స్కూబ్ –1 ఉపగ్రహాలను 570 కిలోమీటర్ల ఎత్తులో అంతరిక్షంలో ప్రవేశపెట్టింది. ఈ ప్రయోగానికి సంబంధించిన కౌంట్ డౌన్ ప్రక్రియను బుధవారం సాయంత్రం 4.02గంటలకు ఇస్రో శాస్త్రవేత్తలు ప్రారంభించారు. కౌంటెన్ సమయంలోనే రాకెట్లో నింధనాన్ని నింపే పక్రియలో నిమగ్నమైన శాస్త్ర వేత్తలు ఎలాంటి అవాతంరాలు చోటుచేసుకోకుండా విజయవంతంగా ప్రయోగాన్ని చేపట్టాలన్న ధృడ నిశ్చయంతో అడుగులు వేశారు. గురువారం సాయంత్రం 6.02గంటలకు కౌంట్ డౌన్ 0కు చేరుకున్న వెంటనే శ్రీహరికోటలోని రెండవ ప్రయోగ వేదిక నుంచి రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ప్రయోగ వేదిక నుంచి



తన గమనాన్ని ప్రారంభించిన పీఎస్ఎల్వీ –సీ53 ఒక్కో దశను దాటుకుంటూ 19 నిమిషాలలో రోదసిలోకి మూడు విదేశీ ఉపగ్రహాలను విడిచి పెట్టి తన పనిని విజయవంతంగా ముగించింది.

**శాస్త్ర వేత్తలను అభినందించిన ఇస్రో చైర్మన్ సోమనాథ్**

పీఎస్ఎల్వీ –సీ53 రాకెట్ విజయవంతంగా ప్రయోగించడంతో షార్లో శాస్త్రవేత్తలు సంబరాలు చేసుకున్నారు. ఒకరికొకరు అభినందనలు తెలుపుకున్నారు.

(మిగతా 2లో..)


ప్రజా సమస్యలను మీడియా ద్వారా ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా ఎదగాలనుకుంటున్నారా?

అయితే రండి.

రెండు తెలుగు రాష్ట్రాల లోని 294 నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్

మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)

రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం

అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని (Master Key) సాధిద్దాం

వివరాలకు సంప్రదించండి

AP : 88869 11944

TS : 76600 27678, 88860 90484

# ఏపీ, తెలంగాణల్లో అసెంబ్లీ సీట్ల సంఖ్య పెరుగుతుందా..?

చిలకలూరిపేట: 30-జూన్(ప్రజా పాలన ప్రతినిధి) :రెండు తెలుగు రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ ముందస్తు ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉందనే ఊహాగానా లతో ఉత్కంఠ నెలకొంది, అసెంబ్లీ సీట్ల సంఖ్య పెంపుపై, మీడియా వర్గాల్లో మరో ఊహాగానం ఉంది. ఈ నివేదికల ప్రకారం, ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలో పేర్కొన్న విధంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో అసెంబ్లీ సీట్ల పెంపుదల అంశాన్ని చాలా కాలంగా పెండింగ్‌లో ఉంచింది .చట్టం ప్రకారం, తెలంగాణలోని అసెంబ్లీ సీట్ల సంఖ్యను ఇప్పుడున్న 119 నుంచి 153కి పెంచాలి. 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్‌ల చొప్పున 34 సీట్ల పెంపుదల. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్‌లో, 25 పార్లమెంట్




నియోజకవర్గాలకు రెండు అసెంబ్లీ సీట్ల చొప్పున, 50 సీట్ల పెంపుతో ప్రస్తుతం ఉన్న 175 నుండి 225కి అసెంబ్లీ స్థానాలు పెరుగుతాయి.లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టేందుకు వీలుగా, తమ తమ రాష్ట్రాల్లోని ప్రతిపాదిత కొత్త అసెంబ్లీ సెగ్మెంట్‌లపై "పరిపాలన నివేదిక" పంపాలని రెండు రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ కోరిందని నివేదికలు తెలిపాయి. ఈ ఊహాగానాలు ఎంత వరకు నిజమో ఎవరికీ తెలియదు, కానీ ఆ అవకాశాన్ని కొట్టిపారేయలేము, ఎందుకంటే రాష్ట్రంలో సీట్ల సంఖ్య పెరిగితే భారతీయ జనతా పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చే అవకాశం ఉంది.అసెంబ్లి సీట్ల పెంపు వల్ల బీజేపీకి ఎలాంటి ప్రయోజనం ఉండదని, ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు కేంద్రం గతేడాది వరకు ఆసక్తి చూపలేదు. కాబట్టి, తమ రాష్ట్రాల్లోని పాలక పక్షాలు కూడా ప్రయోజనం పొందాలని కోరుకోవడం లేదు. గత ఏడాది ఆగస్టులో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ లోక్‌సభలో మల్కాజిగిరికి చెందిన కాంగ్రెస్ ఎంపీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఏ రేవంత్ రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానంగా, సమీప భవిష్యత్తులో అలాంటి అవకాశం లేదని స్పష్టం చేశారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 170 ప్రకారం, 2026 తర్వాత నిర్వహించే తదుపరి జనాభా గణన తర్వాత మాత్రమే రాష్ట్రంలోని అసెంబ్లీ నియోజకవర్గాల డీలిమిటేషన్ చేయవచ్చు."తదుపరి జనాభా లెక్కలు 2031లో మాత్రమే జరుగుతాయి కాబట్టి అప్పటి వరకు అసెంబ్లీ సీట్లను పెంచే అవకాశం లేదు. 2031 జనాభా లెక్కల ప్రకారం జనాభా ప్రాతిపదికన మాత్రమే నియోజకవర్గాల విభజన జరుగుతుంది' అని నిత్యానంద రాయ్ తెలిపారు. అయితే ఇప్పుడు అసెంబ్లీ స్థానాలు పెంచితే తెలంగాణలోని పరిస్థితులను సద్వినియోగం చేసుకుని అధికారంలోకి రావచ్చని బీజేపీ భావిస్తోంది. తెలంగాణపై మాత్రమే కేంద్రం నిర్ణయం తీసుకోదు కాబట్టి, ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఇచ్చిన హామీని నెరవేర్చే సాకుతో ఆంధ్రప్రదేశ్‌లో కూడా సీట్లు పెంచాలని కేంద్రం ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది.

## ప్లీనరీలో పాల్గొన్న వైసిపి నాయకులు



బాపట్ల జిల్లా ప్రజా పాలన ప్రతినిధి:బాపట్ల నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ సమావేశంలో పాల్గొని లోక్ సభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, బాపట్ల ఎంపీ నందిగం సురేష్ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ , డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి పలువురు నాయకులు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వై.యస్.ఆర్. సీపీ పార్టీ కార్యకర్తలు,నాయకులు సర్పంచ్ లు,ఎంపీపీలు,ఎంపీటీసీలు, జడ్పీటీసీ లు పాల్గొన్నారు.

## హై ఓల్టేజ్ విద్యుత్ తగిలి ఆటో దగ్ధం..

(మొదటి పేజీ తరువాయి)

వాళ్లంతా కూలీలు తెల్లవారుజామునే పనులకోసం పొలాలకు ఆటోలో వెళ్తున్నారు. హై వోల్టేజ్ విద్యుత్ వైర్లు వారికి మృత్యు శాపాలుగా మారిపోయాయి. గురువారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది. ఎనిమంది కూలీలతో తాడిమర్రి మండలానికి చెందిన గుండంపల్లి గ్రామవాసులు సమీప పొలాలకు వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పైన ఉన్న వైర్లు కిందకు వచ్చాయి. వాటిని ఆటో డ్రైవర్ గమనించకుండా ముందుకు పోనిచ్చాడు. ఒక్కసారిగా విద్యుత్ ప్రమాదానికి గురి అయి నిప్పులు అంటుకున్నాయి. ఆటోలో ఎనిమిది మంది దాకా ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు.

## కక్ష్యలోకి చేరిన మూడు విదేశీ ఉపగ్రహాలు..

(మొదటి పేజీ తరువాయి)

ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ ప్రయోగం విజయవంతం అయిన అనంతరం ప్రసంగించారు. పీఎస్ఎల్వీ -53 రాకెట్ ను విజయవంతంగా ప్రయోగించడంతో పాటు ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యలోకి ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రయోగం విజయవంతానికి కృషి చేసిన శాస్త్ర వేత్తలను ఆయన అభినందించారు.

## అల్లూరి జయంతి వేడుకలకి చంద్రబాబుకి ఆహ్వానం పలికిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

అల్లూరి జయంతి వేడుకలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హాజరవుతున్న సంగతి తెలిసిందే. ఈ జయంతి వేడుకల్లో భాగంగా భీమవరంలో అల్లూరి విగ్రహాన్ని ప్రధాని ఆవిష్కరించనున్నారు. అట్టహాసంగా జరగనున్నఈ కార్యక్రమానికి రావాలంటూ ఇప్పటికే టాలీవుడ్ అగ్ర హీరో, కేంద్ర మాజీ మంత్రి చిరంజీవికి కూడా కిషన్ రెడ్డి ఆహ్వానం పలికిన సంగతి తెలిసిందే. తాజాగా చంద్రబాబునూ ఆహ్వానిస్తూ కిషన్ రెడ్డి ఆహ్వానం పంపడం గమనార్హం.

# మాయల ఫకీర్ ప్రభుత్వమిది.. వద్దిపర్రు బాదుడే బాదుడు కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సత్యానందరావు...

ఆత్రేయపురం (ప్రజాపాలన ప్రతినిధి): బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా ఆత్రేయపురం మండలం వద్దిపర్రు గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలు పంచిపెడుతూ నిరసన తెలియజేశారు.ఈసందర్భంగా బండారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అసమర్థత, అరాచకం రాజ్యమేలుతున్నాయి. ప్రజా సమస్యలను పక్కన పెట్టి ప్రభుత్వ అధికారులు అధికారపార్టీ నాయకుల సేవకులై తరిస్తున్నారు. నిన్న సత్యసాయి జిల్లాలో హై టెన్షన్ వైరు తెగి ఆటో మీద పడింది. దీనికి నిర్వహణ లోపం కారణం కాగా నింద మాత్రం ఉడత మీద వేసింది ఈ ప్రభుత్వం. ఒక పక్షికో, ఒక ఉడుత కో హై టెన్షన్ వైర్లు షార్ట్ అయ్యి తెగుతాయి అంటే, రోజుకో ఘటన జరగాలి. మీ అసమర్థతను, మరమ్మత్తులు, నిర్వహణ లోపాలను మూగ జీవాల పై నెట్టడం మానుకోండి. ఎలుకలు మద్యం తాగడం, ఉడుత హై టెన్షన్ విద్యుత్ తీగలను తెంపడం, తేనెటీగలు రథం తగలబెడన్నాయనడం ఇలా రాజమౌళి సినిమాను మించిన మాయలతో జగన్ కాలం గడిపేస్తున్నాడు. ఈనాడు పక్కనే గోదావరమ్మ ఉన్నా సాగునీరు సరిపోని పరిస్థితి జిల్లాలో నెలకొంది. దీనికి కారణం హడావుడిగా ఇంకా రైతులు ఖరీఫ్ కి సన్నద్ధం కాకముందే జూన్ 1 నే నీటిని విడుదల చెయ్యడమేనని అధికారులే అంటున్నారు. ఒక పక్క అమ్మ ఒడి అంటాడు. జనవరిలో వెయ్యాలసింది జూన్ నెలాఖరుకు మారుస్తాడు. మధ్యలో ఏప్రిల్,మే కరెంటు బిల్లుల సాకు చూపించి లబ్ధిదారుల్ని తగ్గిస్తాడు. మరో పక్క నాన్న బుడ్డి అంటాడు. కల్తీ మద్యాన్ని ఏ సాకు చూపించకుండా ప్రజలకి అందించి వారి ఆరోగ్యానికి హాని చేస్తాడు. రైతులు తాము అమ్ముకున్న ధాన్యం డబ్బులు వెయ్యమంటే ఎప్పుడో ఖరీఫ్ కి వెయ్యాల్సిన పంట నష్ట పరిహారాన్ని జమ చేస్తాడు. అందులోనూ అంతులేని అవినీతి. ఇన్సూరెన్స్ కంపెనీలు ఇచ్చే నష్ట పరిహారాన్ని తానే ఇస్తున్నట్లు బిల్డప్ ఇస్తాడు. పూర్వం విఠలాచార్య సినిమాలో మాయలు చేసే విలన్లు ఉండేవారు. ఈనాడు ప్రత్యక్షంగా జగన్ రూపంలో ఆ మయాలోడిని చూడాల్సిన పరిస్థితి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు వచ్చిందన్నారు..ప్రజల్లో ఇప్పటికే మార్పు మొదలైంది. ఎప్పుడెప్పుడు ఈ మాయలోడిని



తరిమేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే ఏకైక నాయకుడు చంద్రబాబుగారిని అధికారంలోకి తీసుకువద్దామా అని ప్రజలు అనుకుంటున్నారు. పెరిగిన నిత్యావసర ధరలు అదుపులోకి రావాలన్నా, రోడ్లు, మౌలిక వసతుల పునర్నిర్మాణం జరగాలన్నా, ఉద్యోగాలు రావాలన్నా, ఉపాధి దొరకాలన్నా తిరిగి తెలుగుదేశం గెలవాలని ప్రజలు అనుకుంటున్నారు. ఆ దిశగా కృషి చేయాల్సిన బాధ్యత మాత్రం కార్యకర్తలు స్థానిక నాయకులపై ఉంది. ఈకార్యక్రమంలో ముళ్ళపూడి భాస్కరరావు, వద్దిపర్రు సర్పంచ్ జజ్జవరపు శ్యామలా హరిబాబు, వాకలపూడి హరిబాబు, పల్లికొండ వజ్రకుమార్, చిటికెన సత్యనారాయణ, జజ్జవరపు రమేష్ మరియు వద్దిపర్రు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

## భారీ ఖర్చులతో టీడీపీ అడుగులు

విజయవాడ, జూన్ 30, :తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఎన్నికలకు రెండేళ్లకు ముందే హీట్ పెంచారు. ఎన్నికల వాతావరణాన్ని రాష్ట్రంలో సృష్టించేందుకు తాపత్రయపడుతున్నారు. మహానాడు నుంచి స్పీడ్ ను పెంచేశారు. ఇక చంద్రబాబు జిల్లాల పర్యటనలకు శ్రీకారం చుట్టారు. నియోజకవర్గాల నేతలతో సమావేశం కాకుండా మినీ మహానాడును 26 జిల్లాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అయితే ఇందుకు భారీ మొత్తంలో వ్యయం అవుతుంది. ఈ వ్యయాన్ని ఎవరు భరిస్తున్నారన్నది చర్చనీయాంశంగా మారింది. ఒక్కొక్క మినీ మహానాడుకు దాదాపు పది కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా. తెలుగుదేశం పార్టీ కొంత ఆర్థికంగా ఇబ్బందులు పడుతుందని చెప్పారు. గత ఎన్నకల ఫలితాల తర్వాత విరాళాలు కూడా పెద్దగా రాలేదు. నాయకులు ఆర్భాటంగా విరాళాలు ప్రకటించడమే తప్పించి పార్టీకి సాయం చేయరని చంద్రబాబు స్వయంగా మహానాడులోనే చెప్పారు. ఒంగోలు మహానాడుకే భారీ మొత్తంలో వెచ్చించారు. పొత్తుల్లో పై చేయి సాధించాలన్నా, ప్రజల్లో టీడీపీ వేవ్ ప్రారంభమయిందన్న సంకేతాలను బలంగా పంపాలన్నా మహానాడును పూర్తిగా సక్సెస్ చేయాలనుకున్నారు. అనుకున్నది సాధించారు. కొంత ప్రజల్లో మహానాడుకు వచ్చిన జనంపై చర్చ జరిగేలా చంద్రబాబు చూడగలిగారు. ఒంగోలులో జరిగిన మహానాడుకే దాదాపు 75 కోట్లకు పైగా ఖర్చయినట్లు చెబుతున్నారు. నియోజకవర్గాల నుంచి జనసమీకరణ చేయడానికి, అక్కడి ఏర్పాట్లకు భారీగానే ఖర్చు చేశారు. ఇక మినీ మహానాడును ఏర్పాటు చేయడానికి కూడా జిల్లా స్థాయి నేతలు పార్టీ కేంద్రకార్యాలయం వైపు చూస్తున్నారట. జిల్లాల్లో నియోజకవర్గాల నేతలు కొంత మొత్తం వేసుకున్నా అధిక మొత్తం పార్టీ ఇస్తుంది. అందుకే అనకాపల్లి, విజయనగరంలో మినీ మహానాడుకు కేంద్ర పార్టీ చాలా నిధులు వెచ్చించాల్సి వచ్చిందని చెబుతున్నారు. ఇంకా 24 జిల్లాల్లో మినీ మహానాడులు జరపాల్సి ఉంటుంది. అయితే చంద్రబాబుకు ఆర్థికంగా ఎవరు సహకరిస్తున్నారన్న దానిపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. చంద్రబాబు మామూలుగా జిల్లా పర్యటనలకు వెళితేనే పెద్దమొత్తంలో ఖర్చవుతుంది. అలాంటిది రెండేళ్ల ముందే బాబు ఈ ఖర్చును పెట్టడం వెనక ఎవరు ఉన్నారన్నది సస్పెన్స్ గా మారింది. అయితే చంద్రబాబు నిధుల సేకరణ ఇప్పటి నుంచే ప్రారంభించారని, పార్టీ నిలదొక్కుకోవాలంటే ఇప్పటి నుంచే ఖర్చు చేయకతప్పదని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకే తనకు గతంలో అండగా నిలిచిన వారందరి వద్ద నుంచి నిధుల సేకరణ ప్రారంభించారంటున్నారు. నియోజకవర్గ నేతలు మాత్రం ఖర్చు చేసేందుకు వెనుకాడుతున్నారు. దీంతో పార్టీయే మొత్తం భరించాల్సి ఉంటుంది. ఈసారి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని బలంగా కోరుకునే కొందరు పారిశ్రామికవేత్తలున్నారు. వారి నుంచి మహానాడు, మినీ మహానాడుకు నిధులను సేకరించారని చెబుతున్నారు. ఇంత పెద్దమొత్తంలో ఖర్చు చేస్తే ఎన్నికల నాటికి పరిస్థితి ఏంటన్న సందేహమూ నేతల్లో కలుగుతుంది. కానీ చంద్రబాబు వద్ద ఫైనాన్స్ ప్లానింగ్ ఉందని కొందరు అంటున్నారు. మొత్తం మీద రెండేళ్లకు ముందే టీడీపీ పెడుతున్న ఖర్చు పై రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతుంది.

## వ్యవసాయ మోటార్లకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి జూన్ 30::గ్రామాల్లో వ్యవసాయ మోటార్లకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం గన్నవరం ఎమ్మార్వో కార్యాలయం వద్ద రైతులు ధర్నా చేశారు. వ్యవసాయ మోటార్లకు విద్యుత్ మీటర్లు పెట్టొద్దని, కౌలుదారులకు రైతుల తో సంబంధం లేకుండా కౌలు కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వం రైతులను పూర్తిస్థాయిలో ఆదుకోవాలని, కౌలుదారులకు ఉచితంగా విత్తనాలు ఇవ్వాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు శ్రీమన్నారాయణ అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడుతూ మండల రైతు సంఘం కార్యదర్శి కైలే ఏసుదాసు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ మోటార్లకు విద్యుత్తు మీటర్లు బిగించి రైతులను వ్యవసాయానికి దూరం చేయాలనే కుట్ర పన్నిందని చెప్పారు. చిన్న సన్నకారు రైతులు రానున్న రోజుల్లో వ్యవసాయానికి దూరమై కూలీలుగా మారిపోయే పరిస్థితి వస్తుందని తెలిపారు. రైతులంతా పోరాటం చేస్తేనే ప్రభుత్వం ఇస్తుందన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. రైతుల తో సంబంధం లేకుండా గ్రామాల్లో కౌలుదారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కౌలుదారుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం రెవెన్యూ అధికారులకు వినతిపత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జాస్తి శ్రీనివాసరావు, మధుసూదన రావు, తులిమిల్లి తిరుపతయ్య, ఫ్రాన్సిస్, ప్రజా సంఘాల నాయకులు ఆంజనేయులు, రాంబాబు, సరస్వతి, తాత అబ్బాయి, బుద్దవరం సర్పంచ్ బడుగు బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆశల పల్లకీలో జగన్, బాబు

గుంటూరు, జూన్ 30, :ఏపీలో ఎప్పుడు ఎన్నికలు వస్తాయో తెలియదుగాని..ఇప్పటినుంచే ప్రతి పార్టీ ఎన్నికలే టార్గెట్ గా రాజకీయం నడిపిస్తున్నాయి. అసలు దగ్గరలోనే ఎన్నికలు ఉన్నట్లు రాజకీయం చేస్తున్నాయి. తమ పార్టీ గెలిచేస్తుందంటే?తమ పార్టీ గెలిచేస్తుందని పార్టీల నేతలు సవాళ్ళు చేస్తున్నారు. గత ఎన్నికల్లో 151 సీట్లు గెలుచుకుని అధికారంలోకి వచ్చామని..ఈ సారి 175కి 175 సీట్లు గెలుచుకుంటామన్నట్లుగా వైసీపీ మాట్లాడుతుంది. అసలు టీడీపీ కథ ముగిసిపోయిందని అంటున్నారు. ఆఖరికి సీఎం జగన్ సైతం 175 సీట్లు ఎందుకు గెలవలేమని మాట్లాడుతున్నారు. అంటే వైసీపీ కాన్ఫిడెన్స్ ఎలా ఉందో అర్ధం చేసుకోవచ్చు.ఇక ఇదంతా వైసీపీ వర్షన్?మరి టీడీపీ వర్షన్ ఎలా ఉందంటే?ఈ సారి అధికారం తమదే అని..ప్రజలు వైసీపీని చిత్తుగా ఓడించడానికి రెడీగా ఉన్నారని, ఈ సారి 151 కాదు..15 సీట్లు వచ్చిన గొప్పే అని మాట్లాడుతున్నారు. అలాగే టీడీపీ ఒంటరిగా పోటీ చేసి 160 సీట్లు గెలుచుకుని సత్తా చాటుతుందని అంటున్నారు. ఇది టీడీపీ వర్షన్. ఇక జనసేన వర్షన్ మరోలా ఉంది..ఈ సారి వైసీపీ-టీడీపీలని కాకుండా ప్రజలు తమ వైపు నిలబడేందుకు రెడీగా ఉన్నారని, పవన్ కల్యాణ్ కాబోయే సీఎం అంటూ జనసేన నేతలు మాట్లాడుతున్నారు.అయితే సీట్ల లెక్కల గురించి జనసేన మాట్లాడటం లేదు?ఎందుకంటే జనసేన బలం ఏంటో ఆ పార్టీ నేతలకు బాగా తెలుసు. కాబట్టి జనసేన విషయం పక్కన పెడితే?అసలు వైసీపీ ఏమో 175 అంటుంది?టీడీపీ 160 సీట్లు ఉంటుంది. మరి ఈ రెండు పార్టీల్లో ఏ పార్టీ చెప్పేది నమ్మాలి అంటే?ఏ పార్టీ చెప్పేది నమ్మడానికి లేదనే చెప్పాలి. ప్రజలు మరీ తెలివితక్కువగా లేరు?రెండు పార్టీల నేతలు చెప్పేది నమ్మడానికి సిద్ధంగా లేరు. పైగా వారు చెప్పే సీట్లు నమ్మశఖ్యంగా లేవు. కానీ రాష్ట్రంలో మాత్రం వైసీపీ-టీడీపీల మధ్య హోరాహోరీ ఫైట్ జరిగే ఛాన్స్ ఉంది. అంటే రెండు పార్టీలకు ఫిఫ్టీ-ఫిఫ్టీ ఛాన్స్ ఉందని చెప్పొచ్చు.

## మానవ హక్కుల పై అవగాహన పెంపొందించుకోవాలి




కావలి జూన్ 30 ప్రజాపాలన ప్రతినిధి :మానవ హక్కుల ఉల్లంఘన పై అవగాహన పెంపొందించుకో వలసిన అవసరం ఎంతైనా ఉందని ఆ సంఘం జాతీయ ఛైర్మన్ కోసల కొనయ్య ప్రజానీకాన్ని కోరారు గురువారం జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ ఆలీం అధ్వర్యంలో కావలి లొ అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కొన్నయా మాట్లడుతూ వివిధ ప్రాంతాల లో మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయని కేవలం వాటి పట్ల ఎవరిని సంప్రదించా లో తిలియని పరిస్థితి లో ఉన్నారని అలాంటి వారికి అవకాశం కల్పించి న్యాయ సహాయం చేయాలని కోరారు జిల్లా కమిటి సభ్యులు ఎక్కడ మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయని తెలుసుకొని అక్కడ మన సొంత ఖర్చు లతో వెళ్ళి సలహాలు సూచనలు యువ్వా లని కోరారు ఇందుకు ఒక కార్యాలయము అందుబాటులో ఉండాలని నిర్వహణకు అవసరమైన కొంత తాను సహకరిస్తానని చెప్పారు ఇందులో సౌత్ ఇండియా ఛైర్మన్ రాజు కమిటి ఛైర్మన్ లక్ష్మయ్య ఈ సి మెంబర్ రవికుమార్ చంద్ర శేఖర్ కామాక్షి కమిటి సభ్యులు పాల్గొన్నారు

## వేసవి శిక్షణ విద్యార్థులకు మేలు



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి జూన్ 30::విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుని వివిధ శిక్షణాలను పొందండం అభినందనీయమని రిటైర్డ్ ఉపాధ్యాయులు కడియాల గోపాలరావు అన్నారు. మండలంలోని ముస్తాబాద శాఖ గ్రంథాలయంలో గత 43 రోజులుగా కొనసాగిన వేసవి శిక్షణ గురువారంతో ముగిసింది. ఈసందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ.. సెలవుల్లో తప్పనిసరిగా గ్రంథలయలకు వెళ్ళాలన్నారు. అక్కడ విలువైన పరిజ్ఞానం ఉందన్నారు. చరిత్ర తెలిపే పుస్తకాలు, పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. గ్రంథాలయాదికారి దొండపాటి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# పరిమితిని మించి ప్రయాణికులను ఎక్కించడం ప్రమాదకరం

## బ్రేక్ ఇన్స్పెక్టర్ రాంబాబు




సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: ఎ.పి.ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ సత్తెనపల్లి- యల్.గార్లపాడు – ఎర్రగుంట్లపాడు ఆటోపాయింట్ ను సత్తెనపల్లి పట్టణంలోని గార్లపాడుబస్టాండ్ సెంటర్లో గురువారం బ్రేక్ ఇన్స్పెక్టర్. సిహెచ్ రాంబాబు. సత్తెనపల్లి పట్టణ యస్.ఐ.రఘుపతి. ప్రారంభించారు.ఈసందర్భంగా గార్లపాడుబస్టాండ్ సెంటర్లలో జరిగిన ఆటోయూనియన్ బహిరంగ సభ జరిగింది. సభకు ఏఐటీయుసి సత్తెనపల్లినియోజకవర్గం అధ్యక్షులు కంబాల. శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా బ్రేక్ ఇన్స్పెక్టర్ సి.హెచ్.రాంబాబు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగిస్తూ డ్రంకన్ డ్రైవ్,ఓవర్ లోడ్ ఫ్యాసింజర్ లకు ఎక్కించుకోవడడం,ఎక్కువ సౌండ్ తో స్పీకర్లు వినియోగించడం ప్రమాదకరమని, నిబంధనల మేరకు ఆటోడ్రైవర్స్ ప్రయాణికులకు అప్రమత్తంగా సురక్షిత ప్రయాణం అందించాలని కోరారు. సత్తెనపల్లి పట్టణ యస్.ఐ. రఘువతి మాట్లాడుతూ ఆటోపాయింట్ లో సీరియల్ గా ఆటోలు పెట్టకోని,ట్రాఫిక్ కుఅంతరాయం కలిగించకుండా క్రమశిక్షణతో ఉపాధి కోనసాగించుకోవాలని ఆటోడ్రైవర్స్ కు తెలిపారు.ఏపిఆటోడ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ గుంటూరు ఉమ్మడిజిల్లా అధ్యక్షులు పి.సత్యనారాయణ మాట్లాడుతు కార్మికచట్టాల అమలుకు,ఆటోడ్రైవర్స్ సంక్షేమానికి, లోన్స్,ప్రమాద భీమా,ఆటో పాయింట్స్ ఏర్పాటు, పోలీస్,ఆర్టీఓ డిపార్ట్మెంట్ లతో ఆటో డ్రైవర్స్ సమస్యల పరిష్కారం, తదితర అంశాలపై యూనియన్ కార్మికులకండగా పనిచేస్తుందని తెలిపారు.అనంతరం బ్రేక్ ఇన్స్పెక్టర్ సి.హెచ్. రాంబాబు, సత్తెనపల్లి పట్టణ యస్.ఐ.రఘుపతి గార్లకు ఆటోడ్రైవర్స్ యూనియన్ తరుపున కార్మికులు పూలమాలలు, బోకేలు,శాలువాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో న్యాయవాది, ఏఐటియుసి సత్తెనపల్లి నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు, నరిశేటి.వేణుగోపాల్, సిపిఐ సత్తెనపల్లినియోజకవర్గం కార్యదర్శి, విద్యావేత్త, పి.యిర్మీయా, ఏఐటియుసి పట్టణ అధ్యక్షులు, డి.ఆర్.మస్తాన్, ఎఐవైఎఫ్ జిల్లా నేత కంబాల. ఆనంద్, గార్లపాడు బస్టాండ్ ఆటోపాయింట్ నేతలు జొన్నలగడ్డ నాగయ్య, పోకల శంకర్, పోలయ్య,జగన్నాథం, సాంబయ్య,కోటేశ్వరరావు, రాము,చిరంజీవి, సత్తెనపల్లి పట్టణ ఆటోయూనియన్ నేతలు బి.గోపి,ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి ప్లీనరీ ఏర్పాట్లపై సమావేశం



చిలకలూరిపేట: 30-జూన్(ప్రజా పాలన ప్రతినిధి): ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి ప్లీనరీ ఏర్పాట్లపై ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలకు చెందిన పార్టీ నాయకులతో తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ,మాజీ శాసనసభ్యులు కృష్ణ ఎన్టీఆర్ జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ మరియు రెండు జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు పలువురు ముఖ్యనేతలు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రంథాలయ శాఖ వేసవి విజ్ఞాన శిబిరం



చిలకలూరిపేట: 30-జూన్ (ప్రజాపాలన ప్రతినిధి) నాదెండ్ల మండలం నాదెండ్ల గ్రామం లోని గ్రంథాలయం వారు నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముఖ్య అతిథులు ఆంజనేయులు గ్రంథాలయ శాఖ అధికారి ఆర్ శ్రీనివాసరావు , . సాంబశివరావు హెచ్ఎం , రాము మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి విజ్ఞాన శిబిరము




చిలకలూరిపేట: 30-జూన్(ప్రజాపాలన ప్రతినిధి) :పౌర గ్రంథాలయ శాఖ ఆంధ్రప్రదేశ్ వారి ఆధీనంలో గల అని ౨ గ్రంథాలయాల్లోని పాఠశాల 17-05-2022 %శి% 30-06-2022 వేసవి విజ్ఞాన శిబిరము లో భాగంగా మన చిలకలూరిపేట పట్టణంలోని గ్రంథాలయంలో ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధులు మునిసిపల్ చైర్మన్ షేక్. రఫ్ఫాని, విడదల.సాంబశివరావు, సిడిపిఓ మాణిక్యరావు, డాక్టర్ పి.వి సుబ్బారావు, గ్రంథాలయం అధికారి కావూరి. రమాదేవి గారు అనంతరం పిల్లలకు పాటల పోటీల్లో బహుమతులు అందజేశారు

## మంత్రి సురేష్‌ను కలిసిన ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, జూన్ 30 (ప్రజాపాలన ప్రతినిధి) : తాడేపల్లిగూడెంలో గురువారం జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడానికి వచ్చిన రాష్ట్ర మునిసిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ను శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా భీమవరం నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలను ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. ఇందులో ప్రధానంగా టిడ్కో గృహాల పంపిణీకి శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ మంత్రి ఆదిమూలపు సురేషును ఆహ్వానించారు. వైసీపీ రాష్ట్రస్థాయి ప్లీనరీ జూలై 8, 9 వ తేదీల్లో జరుగునున్న నేపథ్యంలో ప్లీనరీ అనంతరం టిడ్కో గృహాల పంపిణీకి హాజరవుతానని మంత్రి హామీ ఇచ్చారు. అదే విధంగా భీమవరం మున్సిపాలిటీని కార్పొరేషన్ చేయాలని ఎమ్మెల్యే గ్రంధి కోరడంతో మంత్రి సురేష్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే భీమవరం మున్సిపాలిటీని కార్పొరేషన్ చేస్తామని హామీ ఇచ్చారని గ్రంధి శ్రీనివాస్ తెలిపారు.

# జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకకు రండి

**ఆర్ ఎమ్ పి గోకవరం ఏజెన్సీ మండల కన్వీనర్ నిడమర్తి చినబాబు**



గోకవరం ప్రజాపాలన ప్రతినిధి జూన్ 30: జూలై 1 తేది శుక్రవారం ఉదయం 10 గంటలకు కాకినాడలో దంటూ కళాక్షేత్రం వెంకటరత్నం పురం మున్సిపల్ ఆఫీస్ వెనుక కాకినాడ నందు ఆర్ ఎమ్ పి అసోసియేషన్ తూర్పుగోదావరి జిల్లా ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ప్రకాష్ కార్యదర్శి లక్ష్మీ మాధవన్ అధ్యక్షతన నిర్వహిస్తున్న డాక్టర్స్ డే వేడుకకు గోకవరం , రంపచోడవరం ఏజెన్సీ మండలాల ఆర్.ఎం.పి వైద్యులు అందరూ పాల్గోవాలని గోకవరం ఏజెన్సీ మండల కన్వీనర్ నిడమర్తి చిన్నబాబు కోరారు. అలాగే ఈకార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ చవ్వాకుల శేషగిరిరావు ఎమ్ ఎస్ గైనిక్, డాక్టర్ కట్టా రామకృష్ణ ఎమ్ డి జనరల్, శ్రీమతి డాక్టర్ పోరిశెటి విజయ్ దీప్తి ఎమ్ ఎస్- ఈ ఎన్ టి, డాక్టర్ టి.మోహనరావు ఎమ్ ఎస్ ప్లాస్టిక్ సర్జన్ ,ఆర్ ఎమ్ పి రాష్ట్ర అధ్యక్షులు నిడమర్తి సత్తిరాజు, రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామచంద్రరావు చేతులమీదుగా ప్రముఖ వైద్యులకు గౌరవ సన్మానం జరుపబడును కావున ఈ సమావేశానికి జిల్లా ఆర్.ఎం.పి వైద్య అందరూ తప్పక హాజరు కాగలరు.

## ప్రభుత్వం రైతుల దగ్గర కొన్న ధాన్యానికి సొమ్ములు రైతులు ఖాతాలకు జమ చెయ్యాలి: కొండా శ్రీను డిమాండ్



గోకవరం ప్రజా పాలన ప్రతినిధి జూన్ 30: తూర్పు గోదావరి జిల్లా గోకవరం మండలం లో రైతులు ధాన్యం డబ్బులు 21 రోజులకు వెయ్యాలి కానీ అరవై రోజులైనా వేయకపోవడంతో గోకవరం మండలం రైతులు ఆందోళన చేపట్టారు ఈ ఆందోళనకు రైతుల తరపున ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సి డిపార్ట్మెంట్ కన్వీనర్ కొండ శ్రీను సంపూర్ణ మద్దతు ప్రకటించారు ఈ కార్యక్రమంలో శ్రీను మాట్లాడుతూ రైతులకు ఇన్ని రోజులైనా ప్రభుత్వం దాన్యం డబ్బులు వేయకపోవడం బాధాకరమని అన్నారు ఆంధ్రప్రదేశ్లో రైతుల పరిస్థితి అధ్వానంగా తయారైంది కని రైతులు పండించిన ధాన్యానికి డబ్బు వేయకపోవడం అం వల్ల రైతులు ఆందోళనకు దిగారు ఈ క్రాఫ్ హాలిడే ప్రకటించారని అలాగే దేశంలో రైతులందరూ క్రాప్ హాలిడే ప్రకటిస్తే భారత దేశానికి అన్నం పెట్టే వాడు ఉండాలని వెంటనే ఈ ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన దాన్యం డబ్బులు వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్ కొండ శ్రీను డిమాండ్

## ఘనంగా గ్రంథాలయ వేసవి శిబిరం ముగింపు బహుమతు ల ప్రధానోత్సవ వేడుకలు




చీరాల, జూన్ 30, ప్రజాపాలన : గ్రంథాలయాలకు రావటం తప్పకుండా మంచిఅలవాటుగా మార్చుకోవాలని పలువురు వక్తలు సూచిం చారు. గ్రంథాలయ వేసవి శిబిరం ముగింపు సందర్భంగా, బహుమతుల ప్రధానోత్సవవేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. బహుమతుల ప్రధానోత్సవ సభకు, కస్తూర్బా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తవ్వా కృష్ణ మోహనరావు, గీతాసంస్థ చైర్మన్ వలివేటి మురళీకృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ శాలినిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సభాధ్యక్షత వహించిన గ్రంథ పాలకురాలు డి.ధనమ్మ మాట్లాడుతూ, వేసవి విజ్ఞాన శిబిరం మే17 నుండి జూన్30 వరకు,విజయవంతంగా నిర్వహించేందుకు,తోడ్పడిన ఫ్యాకల్టీ మెంబర్లు , స్వచ్ఛం ద సంస్థలకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం దాతలు ముఖ్య అతిథులకు సన్మానం నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ, చీరాల పట్టణంలో పబ్లిక్ లైబ్రరీ సేవలను, మరింతమంది వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వేసవి సెలవుల్లో ఇలాంటి కార్యక్రమాలు, అమలు చేయడం మంచిదన్నారు. శిబిరంలో నిర్వహించిన వివిధ పోటీల్లో, విజేతలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో పవనిభాను, మెడబలిమి లూకా తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం 2005 దుర్వినియోగ పరుస్తున్న కొందరు అధికారులు ఆరోపణ చేస్తున్న బహుజన పరిరక్షణ సమితి



గోకవరం ప్రజా పాలన ప్రతినిధి జూన్ 30: తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం వలు గ్రామాలలో ప్రతి అధికార యంత్రాంగంలో పారదర్శకత, జవాబు దారీతనం తీసుకురావడం కోసం,అధికార యంత్రాంగాల అదుపులో ఉన్న సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు పౌరులకు ఉన్న సమాచార హక్కును చట్టబద్ధం చేయడం కోసం కేంద్ర సమాచార కమిషన్ ను,రాష్ట్ర సమాచార కమిషన్ ను నెలకొల్పడం కోసం సంబంధిత ఇతర అంశాల కోసం ఉద్దేశించినది ఈ చట్టం.కానీ మన గోకవరం మండలంలోని ఉన్నతమైన సమాచార హక్కు చట్టాన్ని హేళన చేస్తూ ఇష్టా రాజ్యంగా ప్రవర్తిస్తున్నారు కొందరు అధికారులు.వారి అక్రమ మార్గాలకు వెన్ను దన్నుగా నిలుస్తున్న రాజకీయ నాయకుల పాదాలకు సమాచార హక్కు చట్టం ప్రతులను దాసోహం చేస్తున్నారు.పౌరులు నిర్లక్ష్యం వహిస్తే ఉత్కృష్టమైన చట్టం నిర్వీర్యం అవుతుంది.అందరూ చైతన్యవంతులై చట్టాన్ని చులకన చేస్తున్న అధికారులను నిలదీయాలి. మండలంలో నిఘా వర్గాలు పర్యవేక్షణలో పనిచేస్తున్నాయా లేదా బహుజన పరిరక్షణ సమితి ఆరోపించారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కై,గుడ్డ సంచులు పంపిణీ




చీరాల, జూన్ 30, ప్రజాపాలన : చీరాల రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, చీరాల నెహ్రూ కూరగాయల మార్కెట్ వద్ద, ప్రజల సౌకర్యార్థం, పర్యావరణ పరిరక్షణ చర్యలలో భాగంగా,రొటేరియన్ అత్తులూరి భాను ప్రసాద్ సహకారంతో, 600 చేతి గుడ్డ సంచులు ప్రజలకు పంపిణీ చేశారు.పర్యావరణాన్ని కాపాడి, ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని నిషేదించుట కొరకు, క్లాత్ క్యారీ బ్యాగ్స్ పంపిణీ చేశామని రోటరీ సభ్యులు తెలిపారు.తదుపరి వేటపాలెం మండలం రోశయ్య కాలనీలోని, ప్రగతి నగర్ మండల ప్రజా పరిషత్ స్కూల్ లో, విద్యార్థులకు ప్యాంట్ లు, షర్టులు, ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, సెక్రటరీ పోలుదాసు రామకృష్ణ, యం.వి.రామారావు, హెడ్ మాస్టర్ కొల్లా అశోక్, ఫణిదపు శివాంజనేయప్రసాద్, ఉమామహేశ్వరరావు, దేగల తిరుపతిరావు, చందలూరి బాల వెంకటేశ్వరరావు, బి.ఎన్. శంకరరెడ్డి, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఉచిత దంత వైద్య శిబిరానికి విశేష స్పందన



చీరాల, జూన్ 30, ప్రజాపాలన : చీరాల సత్యసాయి భజనమండలి నందు, గురువారం నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరంలో, ఆర్. యస్ . దంత వైద్యశాల వైద్యులు డా.ప్రదీప్, డా.తేజస్విని లు, తమ సిబ్బందితో,ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ క్యాంప్ నందు ఉచితంగా దంత పరీక్షలు నిర్వహించడం జరిగింది.అవసరమైనవారికి ఉచితంగా చికిత్స చేస్తామని తెలిపారు.శ్రీ సత్యసాయి భజన మండలి,కొట్ల బజారు, చీరాల ప్రతినిధులు పొగడదండ రవికుమార్, చుండూరి సురేంద్ర ,ముంగర రాంబాబు , పి.వి.సుబ్బయ్య గుప్తా తదితరులు పాల్గొన్నారు.

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు ఫూలే, డాక్టర్ అంబేడ్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ | Rs 5000/- |
| 13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, | Rs 5000/- |
| 14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ | Rs 2000/- |
| 15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ | Rs 2000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు
మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 01, జులై 2022

## బీసీలపై బుల్డోజర్ల వికృత క్రీడ!

ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరు గళమెత్తినా సరే, వారు బుల్డోజర్లకు ఎదురెళ్ళక తప్పని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇప్పుడు బుల్డోజర్ అంటే యంత్రం మాత్రమే కాదు. జగన్మోహన్ రెడ్డి విద్వేషానికి, విధ్వంసానికి అది చిహ్నంగా మారింది. ఏ నియంత పాలనలో కూడా కనపడని పగ, ప్రతీకారం, దౌర్జన్యకాండ జగన్ పాలనలో కనపడుతున్నాయి. కేవలం తనను విమర్శిస్తున్నారన్న అక్కసుతో అర్ధరాత్రి వందలమంది పోలీసులతో వచ్చి అయ్యన్న పాత్రుడి ఇంటి ప్రహరీ గోడను కూల్చివెయ్యడం ఎంత దారుణం? గతంలో ఏ ప్రభుత్వం అన్నా బీసీలపై ఇంత కక్షపూరితంగా వ్యవహరించిందా? మూర్తీభవించిన విద్వేషం ఉన్నవారే గిట్టనివారి ఆస్తులపై ఇంతటి విధ్వంసానికి ఒడిగట్టగలరు. అన్యాయంగా, అకారణంగా బీసీల ఇళ్ళను కూలుస్తున్నారు, ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. ఇదంతా చూస్తే బీసీల అణచివేతే ప్రభుత్వ లక్ష్యమేమో అనిపిస్తుంది. జగన్ ప్రభుత్వంపై విమర్శలు చేసిన మరుక్షణం వారి ఇంటి నిర్మాణాలు స్థానిక మున్సిపలు అధికారికో, జిల్లా యంత్రాంగానికో చట్టవిరుద్ధమైనవిగా కనపడతాయి. నోటీసులేమీ లేకుండానే, సంజాయిషీకి వ్యవధి ఇవ్వకుండానే, ఎప్పుడో నిర్మించిన ఇళ్లను సైతం బుల్డోజర్లతో కూల్చి పారేస్తారు. జగన్ సొంత మీడియాలో జూన్ 15, 2022న 'ఇదేం వైపరీత్యం' పేరిట ఒక సంపాదకీయం వచ్చింది. ప్రజలపైకి బుల్డోజర్లు పంపుతున్న ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్? వైఖరిని ఆ సంపాదకీయం తీవ్రంగా నిరసించింది. ఉత్తరప్రదేశ్‌లో రాజ్యం తానే ఆరోపణలు చేసి, తానే నేర నిర్ధారణకు పూనుకొని, తనను తానే న్యాయమూర్తిగా భావించి శిక్షను కూడా ప్రకటించటం ఏం రాజ్యాంగం ప్రకారం సబబో యోగి ఆదిత్యనాథ్ ఆత్మావలోకనం చేసుకోవాలని ఆ సంపాదకీయం హితవు చెప్పింది. మరి జగన్ నేడు ఆంధ్రప్రదేశ్‌లో చేస్తున్నది ఏ విధంగా దీనికి భిన్నం? జగన్మోహర్ రెడ్డికి ఒక నీతి, యోగి ఆదిత్యనాథ్‌కి మరో నీతా? జగన్మోహన్ రెడ్డి నీతులు చెప్పడమే కానీ ఆచరించరా? మూడేళ్ళ క్రితం మీ పరిపాలన ప్రారంభమే బుల్డోజర్ల చప్పుడుతో మొదలైంది. చంద్రబాబు కట్టారన్న అక్కసుతో అర్ధరాత్రి ప్రజావేదికను కూల్చివేశారు. అదే బుల్డోజర్లతో మూడేళ్ళుగా బీసీ నాయకుల ఇళ్లను ధ్వసం చేస్తున్నారు. రెండు సెంట్లు ఆక్రమించుకున్నారన్న ఆరోపణతో అర్ధరాత్రి ఆర్డీఓ, ఎస్పీతో సహా 300 మంది పోలీసులను ఉపయోగించి అయ్యన్న పాత్రుడి ఇంటి ప్రహరీ గోడను కూల్చారే, మరి తండ్రి అధికార పునాదులపై అచిరకాలంలోనే అవినీతి మహాసామ్రాజ్యాలు నిర్మించుకున్న జగత్ కంత్రీలకు ఎలాంటి శిక్షలు విధించాలి? ఇడుపుల పాయలో ఆక్రమించుకొన్న 600 ఎకరాల అసైన్డు భూమి విషయంలో ఏం జవాబు చెబుతారు? అయ్యన్నది నిజంగా అక్రమ కట్టడం అయితే అర్ధరాత్రి వందల మంది పోలీసులతో రావాల్సిన అవరం ఏమిటి?ప్రజాస్వామ్యంలో ప్రభుత్వంపై విమర్శలు చెయ్యడం, ప్రశ్నించడం సహజం. అంతమాత్రాన బరితెగించి ప్రతిపక్ష బీసీ నాయకుల ఇళ్లను కూల్చడం, ప్రహరీ గోడలు కూల్చడం, ఇతర ఆస్తులను ధ్వంసం చెయ్యడం, అక్రమ కేసులు బనాయించడం వంటి చర్యలకు తెగపడతారా? ప్రతిపక్షం ప్రజలపక్షాన నిలుస్తుంది. ప్రభుత్వం చేస్తున్న తప్పులను నిలదీస్తుంది. అలాగాక ప్రతిపక్షం కూడా ప్రభుత్వానికి భజన చెయ్యాలి అనుకోవడం అహంకారం అవుతుంది. మూడేళ్ళుగా హత్యలు, హత్యాయత్నాలు, అక్రమ కేసులు, గృహనిర్బంధాలు, కక్షసాధింపులు, ఆస్తుల ధ్వంసం, ఉద్యోగాల రద్దు, ఆత్మహత్యలకు ప్రేరేపించడం వంటి దారుణమైన పరిస్థితులు సృష్టించి రాష్ట్రంలో ఇక బీసీలు బతకాలా వద్దా అనేంతటి దుర్భరమైన పరిస్థితి కల్పించారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి భయభ్రాంతులకు గురిచేస్తూ వందలాది మంది బీసీలపై దాడులు చేసి బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు.తెలుగుదేశం పార్టీ చోడవరంలో నిర్వహించిన మినీ మహానాడు విజయవంతం కావడం, ఆ సభలో సీఎం జగన్‌తో పాటు పలువురు మంత్రులను అయ్యన్నపాత్రుడు విమర్శించడంతో ఆయనపై కక్ష గట్టారు. రెండుసెంట్ల స్థలం ఆక్రమించారంటూ చాలా ఏళ్ల క్రితం నర్సీపట్నం మున్సిపాలిటీలోని శివపురంలో నిర్మించుకున్న ఇంటి ప్రహరీని ఆదివారం తెల్లవారుజామున కూలగొట్టారు. విమర్శించిన వారిని మానసికంగా దెబ్బతీయడమే లక్ష్యంగా వ్యవహరిస్తుంది జగన్ ప్రభుత్వం. మొదట సీనియర్ నాయకుడైన సబ్బం హరి అధికార పార్టీ నిర్ణయాలను, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారని ఆయనపై కక్ష గట్టింది. సీతమ్మధారలో ఆయన నిర్మించుకున్న భవనంలో జీవీఎంసీ పార్కుకు చెందిన ఆరు అడుగుల వెడల్పు మేర స్థలం కలిసిపోయిందంటూ, అందులో ఉన్న వాచ్‌మెన్ బాత్‌రూమును కూలగొట్టించింది. ఆ తర్వాత తెలుగు దేశం పార్టీ తరపున విశాఖ ఎంపీగా పోటీ చేసిన బాలకృష్ణ చిన్నల్లుడు శ్రీభరత్‌కు చెందిన గీతం విశ్వవిద్యాలయంలో ప్రభుత్వ భూమి ఉందని, కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా ప్రధాన ప్రవేశ ద్వారాన్ని కూలగొట్టించింది. మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును వైసీపీలోకి రావాలని ఆ పార్టీ నేతలు ఆహ్వానించారు. ఎమ్మెల్సీ పదవి ఇస్తామని ఆశ చూపించారు. తాను పార్టీ మారబోనని శ్రీనివాసరావు స్పష్టం చేశారు. దీంతో కక్షగట్టి గాజువాకలో ఆయన నిర్మిస్తున్న వాణిజ్య సముదాయాన్ని జీవీఎంసీ సిబ్బందితో కూలగొట్టించారు. అదేవిధంగా అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద డాబా గార్డెన్స్‌లో వాణిజ్య సముదాయం నిర్మిస్తుండగా, ప్లాన్ ప్రకారం లేదని ఆరోపిస్తూ దానిని కూడా ఆదివారం రోజునే కూలగొట్టారు. ఇలాంటి పనులకే రెవెన్యూ, మున్సిపల్, పోలీసు శాఖలను విస్తృతంగా వాడుకుంటున్నది జగన్ ప్రభుత్వం.ప్రజల పక్షాన పోరాడుతున్న ప్రతిపక్షాన్ని వేధించడం జగన్ ప్రభుత్వానికి ఒక వికృత క్రీడగా మారింది. ఈ తరహా దమన కాండ గత మూడేళ్ళుగా కొనసాగుతూనే ఉంది. చట్టసభల్లో ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారన్న కక్షతో మాజీ మంత్రి, శాసన సభాపక్ష ఉపనేత కింజరాపు అచ్చెన్నాయుడిని అక్రమంగా గోడలు దూకి ఒక దొంగని అరెస్టు చేసినట్లు అరెస్టు చేశారు పోలీసులు. శస్త్రచికిత్స చేయించుకొని ఉన్నా, మందులు వేసుకోవాలన్నా అనుమతించకుండా 600కి.మీ. రోడ్డు మార్గంలో తీసుకు వెళ్లి ఆసుపత్రి పాల్జేశారు. ఉన్న గాయానికి ఇన్ఫెక్షన్ సోకటంతో మరోసారి శస్త్ర చికిత్స చేయాల్సిన దుస్థితిని కల్పించారు. అచ్చెన్నాయుడిని మొత్తం 80 రోజులకు పైగా కస్టడీలో ఉంచి వేధించారు. తహశీల్దారు కార్యాలయంలో ఫోటో తొలగించడాన్ని ప్రశ్నించినందుకు మాజీమంత్రి అయ్యన్న పాత్రుడిపై ఏకంగా అట్రాసిటీ కేసులు, నిర్భయ చట్టం కింద కేసులు పెట్టి వేధించారు. ప్రభుత్వం చేస్తున్న రాజ్యాంగ ఉల్లంఘనలను చట్టసభల వేదికగా అడ్డుకుంటున్నానన్న కారణంతో పెళ్ళిలో అక్షింతలు వేశానని నాపై అట్రాసిటీ కేసులు పెట్టారు. శాసన మండలి వేధికగా నాపై దాడి చేయడానికి ప్రయత్నించారు. శాసన మండలి సాక్షిగా బీదా రవిచంద్ర యాదవ్‌పై మంత్రులు దాడికి దిగారు. సౌమ్యుడైన మాజీ మంత్రి కొల్లు రవీంద్రను కుటుంబ కక్షలతో జరిగిన రౌడీ షీటర్ హత్య కేసులో ఇరికించి వేధించారు. మాజీ విప్ కూన రవికుమార్‌పై తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేశారు. మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ మూర్తిపై తప్పుడు కేసులు పెట్టారు. టీడీపీ అధికార ప్రతినిధి, విజయవాడ మాజీ మేయర్ పంచుమర్తి అనురాధపై వైసీపీ సోషల్ మీడియాలో అసభ్యంగా పోస్టులు పెడుతూ తీవ్ర వేధింపులకు పాల్పడ్డారు. మంగళగిరి మున్సిపల్ ఛైర్మన్ గంజి చిరంజీవిపై తప్పుడు కేసులు పెట్టారు. పెందుర్తిలో ఆళ్ల శ్రీనివాస రావుబీ కోడుమూరులో చరణ్ కుమార్, ఉరవకొండ సురేంద్ర, తంబళ్లపల్లి చౌడప్ప రామరాజు, కురబకోట సాంబశివ, పుంగనూరు గురుస్వామి, వినుకొండ నాసరయ్య యాదవ్‌లపై అక్రమ కేసులు బనాయించారు. ఈ మధ్య తన ఫోనుకి వచ్చిన మెసేజీని ఫార్వార్డ్ చేసినందుకు గౌతు శిరీషను సీఐడీ వారు విచారణకు పిలిచి వేధించారు. అనైతిక, అప్రజాస్వామిక విధానాల ద్వారా బీసీలను అణగదొక్కుతున్నది జగన్ ప్రభుత్వం. బీసీ సామాజిక వర్గానికి చెందిన వందలాదిమందిపై తప్పుడు కేసులు పెట్టింది. నిలువెల్లా ఇంత విషం నిండిన రాజకీయ నాయకుడిని ప్రపంచంలో ఎక్కడా ప్రజలు చూసి ఉండరు. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నది జగన్ ప్రభుత్వం. ఆత్మగౌరవానికై బీసీలు ఏకమై నినదించాల్సిన తరుణమిది.

## ఇక సాలు దొర.. సెలవు దొర!



అరచేతిల 'బెల్లం' అని రాసి నాకితే, తీపయితదా? అట్లనే 'అభివృద్ధిలో గ్రేటు, మార్చేశినం తెలంగాణ ఫేటు' అని ప్రాసలతో మెట్రో పిల్లర్ల మీద, బస్టాండ్ల మీద రంగు రంగుల ప్రకటనలు ఇప్పించుకుంటే అభివృద్ధి అయిపోయినట్టేనా? 2014లో టీఆర్ఎస్ మేనిఫెస్టో మొత్తం 32 పేజీలు. 2018లో మెనిఫెస్టో మొత్తం 15 పేజీలు. అసలు ఈ మేనిఫెస్టోలో ఎన్ని అమలు చేసిన్రో, శ్వేత పత్రం విడుదల చేయడానికి గానీ, చర్చించడానికి గానీ మీరు సిద్ధంగా ఉన్నరా? మీ సామెతలు, మాయ మాటలతో తెలంగాణ ప్రజలను అరిగోసలు పెట్టింది సాలు దొర.. సెలవు దొర!ఎనిమిదేండ్లయింది, నా తెలంగాణ పల్లెల్లో పెంకల ఇండ్లూ, రేకులిండ్లూ, గుడిసెలూ... ఇంకా డబుల్ బెడ్రూం ఇండ్లు కాలే. నా తెలంగాణ బక్క రైతు మెడలో అప్పుల ఉరితాడు తెగలే. ఇంకా నా నిరుద్యోగ తమ్ముండ్ల కండ్లల్ల ఎర్రని ఎదురుచూపులే తప్ప ఇంటికో ఉద్యోగం రాలే. బడులు, విశ్వవిద్యాలయాలు బాగుపడలే. కేజీ టు పీజీ ఉచిత విద్య అమలుగాక, తల్లిదండ్రుల ఫీజుల కష్టాలు పోలే. జిల్లాకో సూపర్ స్పెషాలిటీ రాలే. ఆస్పత్రికి ఖర్చుల కన్నీళ్లూ తగ్గలే. ఎనిమిదేండ్లయింది, దళితుడిని ముఖ్యమంత్రిని చెయ్యలే, దళితులందరికీ మూడెకరాల భూమీ పంచలే, దళితబంధు ఇయ్యలే. గిరిజనులకు ఇస్తనన్న పన్నెండు శాతం రిజర్వేషన్లు కూడా ఇయ్యలే. కరీంనగర్ లండన్ కాలే, వరంగల్ డల్లాస్ కాలే, పాత బస్తీ ఇస్తాంబుల్ కాలే. మీ పిట్టల దొర మాటలు సాలు దొర.. సెలవు దొర!అసలు ఈ రాష్ట్రానికి ఒక ముఖ్యమంత్రి ఉన్నరా? కోట్ల రూపాయల ప్రజాధనం వృథా చేస్తూ ప్రగతి భవన్ నుంచి ఫామ్‌హౌజ్‌కి, అటూ ఇటూ తిరుగుడు తప్ప, ఆయన ఏనాడైనా ప్రజల కష్టాలు విన్నరా? తెలంగాణ ఉద్యమంలో ప్రాణ త్యాగం చేసిన అమరవీరులను ఏ రోజూ ఈ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా తలచుకోలేదు. వాళ్ల కుటుంబాలను ఆదుకోలేదు. మంచిగున్న సచివాలయం కూలగొట్టి కొత్తది కట్టించుకోవడానికి, టైం ఉంటది. ప్రగతి భవన్, ఫామ్‌హౌజ్‌కి మరమ్మత్తులు చేయించుకోవడానికి టైం ఉంటది. కానీ, పక్కనే ఉన్న అమరవీరుల స్తూపాన్ని, అంబేద్కర్ విగ్రహాన్ని ఏండ్లకు ఏండ్లయినా పూర్తి చేయడానికి గానీ, అక్కడ పరిస్థితి ఎట్లుందో చూడటానికి మాత్రం టైం ఉండదు. జయశంకర్ సార్ గురించి ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతయ్‌గానీ, కోట దాటొచ్చి ఆయనకు నివాళులు అర్పించిన సందర్భాలే కనపడవు. ఈ ఎనిమిదేండ్లల్లో టీఆర్ఎస్ ప్రజల పార్టీగా కాకుండా కుటుంబ పార్టీగా, ఉద్యమ పార్టీగా కాకుండా ఉద్యమ ద్రోహులను భుజాన మోసే పార్టీగా అవతరించింది. ఇగ మీ నియంత పోకడ సాలు దొర.. సెలవు దొర!జుబ్లీహిల్స్‌తో సహా పలు ప్రాంతాల్లో వరుసగా మైనర్ బాలికలపై అత్యాచారాలు జరిగితే, సీఎం కేసీఆర్ కనీసం ఖండించలేదు. సత్వర న్యాయం చేస్తమని బాధితులకు భరోసా ఇయ్యలేదు. ఇలాంటి దురాగతాలకు పాల్పడితే సత్వర చర్యాలుంటాయనే సందేశం కూడా ప్రజలకు పంపలేదు. రాష్ట్రంలో 2014లో 938 పోక్సో కేసులు నమోదయితే, 2021లో అవి ఏకంగా 2567కి పెరిగినయ్, బాధ్యతలేని పాలనే దీనికి కారణం. ఊళ్లను బార్లకు, సిటీలను డ్రగ్స్‌కు, పబ్బులకు అప్పగించి, టీఆర్ఎస్ మన తెలంగాణ సంస్కృతిని ధ్వంసం చేసింది. ఉద్యమ ఆకాంక్షల కోసం టీఆర్ఎస్‌ని ఎదురించి పోరాడ్తదని కాంగ్రెస్ నాయకులను ప్రతిపక్షంలో కూర్చోబెడితే, రెండు దఫాలుగా వాళ్లు గెలవంగనే గులాబీ గూటికి చేరిన్రు. తెలంగాణలో 2014 నుంచి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కావొచ్చు, ఎమ్మెల్సీలు కావొచ్చు, స్థానిక సంస్థల ప్రతినిధులు కావొచ్చు... వారిలో ఎంతమంది అమ్ముడుపోయిన్రో తెలంగాణ ప్రజలకు లెక్కలతో సహా తెలుసు. ఇట్లా అమ్ముడుపోయే నాయకులను సప్లయి చేస్తూ కాంగ్రెస్ పార్టీ పరోక్షంగా టీఆర్ఎస్‌కి కొమ్ముకాస్తున్నది. అందుకే, ఈ రెండు పార్టీల్లో దేనికి ఓటేసినా లెక్క మాత్రం ఒక్క ఖాతాలోకే పోతది. కాంగ్రెస్ నాయకులు అంగడీలో సరుకులాగా అమ్ముడుపోతుంటే, బీజేపీ ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ప్రజా సమస్యలపై సంగ్రామం చేస్తున్నది. నయా నిజాంకు ఎదురు తిరుగుతున్నది. 2014 నుంచి ఇప్పటి వరకు బీజేపీ నుంచి గెలిచిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల ప్రతినిధుల్లో ఏ ఒక్కరూ అమ్ముడు పోలేదు. పోరాట జెండాను ఎత్తుకొని ప్రజల గొంతెక్కి ప్రశ్నిస్తున్నరు. కాంగ్రెస్, టీఆర్ఎస్, ఎంఐఎం... వీళ్లందరూ ఒక్కటే. టీఆర్ఎస్‌- కల్వకుంట్ల కుటుంబం కోసం పని చేస్తది. కాంగ్రెస్‌- గాంధీ కుటుంబం కోసం పని చేస్తది. ఎంఐఎం- ఓవైసీ సోదరుల కుటుంబం కోసం పని చేస్తది. ఇలాంటి బంధుప్రీతి, అవినీతి పార్టీల వల్ల వారి బంధువర్గం బాగుపడ్డది కానీ, ప్రజల బతుకులు బాగుపడయ్. 2004-14 మధ్య కాంగ్రెస్ పార్టీ దేశాన్ని కుంభకోణాల ఊబిలో కూరుకుపోయేలా చేస్తే, ఇక్కడ ఈ ఎనిమిదేండ్లలో టీఆర్ఎస్ తమ బంధువర్గాన్ని కోటీశ్వరులను చేసుకొని, రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది.టీఆర్ఎస్ బ్యాలెన్స్ షీట్ చూసి టికెట్ ఇస్తది. దానికి నిదర్శనం మొన్నటికి మొన్న రాజ్యసభకు ఎన్నికైన ఆ పార్టీ ఎంపీలు. సిగ్గుపడాల్సిన విషయం ఏందంటే, పీసీసీ ప్రెసిడెంట్ పదవిని కొనుక్కున్నరని స్వయంగా వాళ్ల పార్లమెంటు సభ్యులే బహిరంగంగా చెప్పడం! ఇతర పార్టీల్లాగ బీజేపీ కుటుంబ పార్టీ కాదు. క్రమశిక్షణ గల పార్టీ. బయోడేటాను చూసి బాధ్యతా యుతమైన ప్రతినిధులను ఎంపిక చేసే పార్టీ. సామాజిక న్యాయాన్ని ఆచరణలో పెట్టే పార్టీ. బీజేపీ నుంచి నరేంద్రమోదీ ప్రధానమంత్రి అయ్యాక ఒక దళితుడు రాష్ట్రపతి అయిన్రు. అగ్రవర్ణ పేదలకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో పది శాతం రిజర్వేషన్లు వచ్చినయ్. బీసీలకు జాతీయ కమిషన్ ఏర్పాటైంది. దేశంలో మొదటి సారిగా కేంద్ర మంత్రివర్గ విస్తరణలో 27మంది బీసీలకు చోటు దక్కింది. ఇప్పుడు రాష్ట్రపతి అభ్యర్థిగా ఆదివాసీ మహిళ అయిన ద్రౌపది ముర్మును ప్రకటించింది.విద్యార్థులు, ఉద్యోగులు, ఆర్టీసీ కార్మికులు, సింగరేణి కార్మికులు, విద్యుత్ సిబ్బంది... ఇట్లా సకల జనులు ఉద్యమం చేస్తే తెలంగాణ వచ్చింది. కానీ, తెలంగాణ రాష్ట్రాన్ని ఇయ్య కుండా అరవై ఏండ్లు అరిగోసలు పెట్టిన కాంగ్రెస్, తెలంగాణ ఇచ్చినమని ప్రచారం చేసుకుంటున్నది. ఉద్యమ ద్రోహులను పల్లకిలో మోస్తున్న టీఆర్ఎస్ మేమే తెచ్చినమని గొప్పలు చెప్పుకుంటున్నది. కానీ ఇక్కడ ఒకటి చెప్పాలే- 1969లో తెలంగాణ తొలిదశ ఉద్యమానికి పురుడుపోసింది బీజేపీ అనుబంధ ఏబీవీపీ. మలిదశ ఉద్యమంలో అన్ని పార్టీలకంటే ముందు రాష్ట్ర విభజనపై స్పష్టంగా తీర్మానం చేసింది బీజేపీ. పార్లమెంటులో తెలంగాణ బిల్లుకు మద్దతిచ్చింది బీజేపీ. ఇప్పుడు ఉద్యమ ఆకాంక్షల్ని నెరవేర్చడానికి నియంతృత్వ కుటుంబ పాలనపై పోరాటం సాగిస్తున్నది బీజేపీ. ఆశపడి ఎల్లిపాయలు తిన్నా రోగం అట్లనే ఉన్నట్టు, ఉద్యమ పార్టీ అని టీఆర్ఎస్‌ని గెలిపిస్తే, తెలంగాణ పరిస్థితి కొంచెం కూడా మారలే. కాళేశ్వరమని, లిఫ్టులని, డ్యాములని, మిషన్ కాకతీయ అని డంబాలు గుప్పించిన్రు. కానీ, ఉమ్మడి రాష్ట్రంలో ఎన్ని నీళ్లు పారినయో, ఇయ్యాళ కూడా తెలంగాణల అన్నే నీళ్ళు పారుతున్నయ్. కృష్ణ, గోదావరి పరివాహక జిల్లాల్లో నీళ్ల గోసలు తీరక, నేటికీ పాలమూరు సహా తెలంగాణ పల్లెల్ల వలసలు ఆగలే. పేరుకే ఇరవై నాలుగు గంటల కరెంటు కానీ, తెలంగాణ వ్యాప్తంగా ఎవుసం ఎండుతున్నది. రైతు గుండె మండుతున్నది. 'రైతు బంధు' పేరు చెప్పి మస్తు చేసినమని పబ్లిసిటీ చేసుకుంటున్నరు. కానీ, వాళ్లు ఇచ్చిన హామీ ప్రకారం ఇంత వరకు ఉచిత ఎరువులను రైతులకు ఇయ్యలే. రుణమాఫీ చెయ్యలే. రబీ సీజనులో వరి మీద గడికో మాటతో భయపెట్టి, రైతుల ఉసురు పోసుకున్రు. తెలంగాణలో ఇప్పుడు ప్రతి వర్గం గోస పడుతున్నది. ప్రతి ఉద్యమకారుడు, ప్రతి మేధావి నిరాశలో కూరుకుపోయిండు. అమరవీరుల కుటుంబాలు ఆవేదనలో మసులుతున్నయ్. లాఠీలకు, జైళ్లకు తలొగ్గకకుండా ఉద్యమంలో కొట్లాడిన ఉద్యమ నాయకులకు, విద్యార్థులకు రాజకీయ అవకాశాలు లేకుండా పోయినయ్. కాబట్టి, తెలంగాణ ఆత్మగౌరవం నిలపడం కోసం జులై మూడో తేదిన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్సులో బీజేపీ బహిరంగ సమావేశం నిర్వహిస్తున్నది. దొరల పాలన నుంచి మరోసారి విమోచన కలిగించడానికి, సామాజిక న్యాయానికి పునాదులు వేయడానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహా బీజేపీ అధినాయకత్వం అంతా తెలంగాణ ప్రజలకు అండగా నిలవడానికి వస్తున్నది. పరేడ్ గ్రౌండ్స్‌లో కాషాయ జెండాతో నడుం కడదాం, దొర పాలనకు సెలవిద్దాం. రాబోయే రోజుల్లో డబుల్ ఇంజిన్ సర్కారుతో ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చుకుందాం.

## కులవివక్షల సుడిలో దళిత సర్పంచ్‌లు

దళిత బహుజనవర్గాలకు 'రాజ్యాధికారం' దక్కాలనే నినాదాలు మనకు నిత్యానుభవమే. పాలకవర్గ పార్టీలు తమ ఎన్నికల ఎత్తుగడలకోసం దళిత ప్రముఖులను రాష్ట్రపతి, ముఖ్యమంత్రి, న్యాయమూర్తి పదవులలో నియమిస్తున్నాయి. అయితే సమాజంలో అట్టడుగు స్థాయిలో వివక్షలూ, దోపిడీ పెత్తనాలూ కొనసాగుతూనే ఉన్నాయి. రిజర్వేషన్ల పుణ్యమా అని, దళిత ఐఏయస్, ఐపియస్, తదితర అధికార వర్గమూ ఏర్పడింది కానీ, వారు పాలక వర్గాల సేవలో మునిగి, విశాల ప్రజానీకం వెతలను పట్టించుకొనే స్థితిలో లేరు. తమిళనాడులో 69శాతం రిజర్వేషన్లు ఇస్తున్నారని, అలా అన్ని రాష్ట్రాలలోనూ ఇవ్వాలని దళిత బహుజన ఉద్యమాలు చేసేవారే కానీ, పీడితుల, తాడితుల ఉద్ధరణకు అంకితమైన వారు అరుదు. పెరియార్ గడ్డపై సంభవిస్తున్న దారుణాలకు సంబంధించి 2019 నవంబర్‌లో బహిర్గతమైన మూడు వాస్తవాలను చూద్దాం.మొదటిది కులవివక్ష విస్తృతి. రాజ్యాంగబద్ధ హక్కులు గ్రామ సర్పంచులకే దక్కకుండా కాలరాచివేస్తున్నారు. తమిళనాడులో ఇప్పటిదాకా సర్పంచ్‌లుగా ఎన్నికైన 4000మంది దళితుల్లో 1200మంది కులవివక్షను ఎదుర్కొంటున్నారని రంగస్వామి ఎలాంగో నిర్ధారించారు. సియస్‌ఐఆర్ సైంటిస్టు ఉద్యోగానికి రాజీనామా చేసి, కన్న ఊరు (చెన్నైకి కూతవేటు దూరంలో ఉన్న కూతంబాక్కం) ప్రజల కోరిక మేరకు సర్పంచ్‌గా గెలిచి, 1996-2006 మధ్య ఆ పదవీ బాధ్యతలు నిర్వర్తించిన దళిత బుద్ధిజీవి రంగస్వామి. తన అనుభవాలతో ఆయన ఒక 'పంచాయత్ అకాడమీ'ని స్థాపించారు. ఆ సంస్థ ద్వారా ఇంతవరకు 700 మంది సర్పంచ్‌లకు గ్రామపాలనలో శిక్షణ ఇచ్చారు. ఈ క్రమంలో నిశిత పరిశీలనతో దళిత సర్పంచ్‌లు ఎదుర్కొంటున్న వివక్ష ఏ స్థాయిలో ఉందో ఆయన అవగతం చేసుకున్నారు.రెండోది కుల వివక్ష వికృతాలు. తమిళనాడులోని దళిత సర్పంచ్‌లు 13 రకాల కులవివక్షను ఎదుర్కొంటున్నారని గాంధీగ్రామ్ విశ్వవిద్యాలయ మాజీ ప్రొఫెసరు జి. పళనితురై నిర్ధారించారు. గ్రామపాలనా నిర్వహణ గురించి ఏళ్ల తరబడి పరిశీలించి, 'దళిత పంచాయత్ సర్పంచ్‌ల సమాఖ్య'ను స్థాపించి, వారికి యూనివర్సిటీలో ఆయన పలు శిక్షణ శిబిరాలు నిర్వహించారు. ఆ వికృతాలు ఎలా ఉన్నాయో చూడండి : పంచాయతీ కార్యాలయంలో కుర్చీలో కూర్చోనివ్వరు, జెండా ఆవిష్కరణ చేయనివ్వరుబీ రెవెన్యూ తదితర అధికారిక రికార్డు లివ్వరుబీ పంచాయతీ లెక్కలు చెప్పరుబీ వారి అభిప్రాయాలకు విలువనివ్వరు, నిర్ణయాధికారాలుండవుబీ సామాజిక న్యాయ సమస్యలను లేవనెత్తనివ్వరుబీ పై కులాలకు చెందిన ఉపాధ్యక్షులూ, ఇతరులదే పూర్తి అజమాయిషీబీ గట్టిగా నిలబడిన సర్పంచ్‌లపై భౌతికదాడులుబీ గ్రామంలో పంచాయతీ గుమాస్తాలు, ప్రభుత్వ ఆఫీసులకు పనిపై వెళ్తే అక్కడి అధికారులూ ఖాతరుచేయరుబీ ఇన్ని జరిగినా, తమపార్టీ ఏం చెబితే అదిచేయాలిబీ అన్యాయాల పట్ల మౌనం వహించి తీరాలి. ఇవన్నీ సామాజిక జీవితంలో కాక, అధికార బాధ్యతల నిర్వహణలో తలెత్తే సమస్యలని పళనితురై చెప్పారు. 'నేను రిటైరైన కొద్దికాలానికే అధికార పార్టీల జోక్యంతో విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యల నధిగమించేందుకై దళిత సర్పంచ్‌లకు శిక్షణ నిచ్చే కృషి ఆగిపోయింది. పెరియార్ పుట్టిన గడ్డపై జీవిస్తున్నామని చెప్పుకోటానికి సిగ్గుపడాలి' అని ఆయన అన్నారు.విధి నిర్వహణలో ఎదురయ్యే అవరోధాలు, అవమానాలను నివారించుకునేందుకై దళిత సర్పంచ్‌లకు రంగస్వామి ఎలాంగో 'కొన్ని ఎత్తుగడలు' సూచించారు. అవి: పై కులాల పెద్దలను కలిసి, వారి 'ఆమోదాన్ని' పొందేందుకు ప్రయత్నించడంబీ ఘర్షణాత్మక వైఖరితో కాక, సామరస్యంగా వ్యవహరించడంబీ కుర్చీలో కూర్చోనివ్వక పోతే, క్రింద కూర్చోవడంబీ పంచాయతీ ఆఫీసులోకి రానివ్వకపోతే ఇంటినుంచే పనిచేయడంబీ భేషజాలు పూర్తిగా వదిలేయడం. 'ఇలా ఆరునెలలు ఓపిగ్గా పనిచేస్తే, చాలామంది మారుతారుబీ మేం శిక్షణ ఇచ్చిన కొందరు అలా చేసారుకూడా' అని రంగస్వామి తెలిపారు. తమిళనాడు పాలక వర్గాల వైఖరి దృష్ట్యా ఆయన సూచనలు బహుశా సబబైనవేమో! ఏమైనా ఆయన చెప్పినది 'ఆత్మగౌరవ ఉద్యమ' రాష్ట్రానికి సిగ్గు చేటే కదా! మూడోది పెరియారిస్టు పార్టీల, ప్రభుత్వాల ఆచరణ. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన దళిత సర్పంచ్‌ల పట్ల కులవివక్షకు పరాకాష్ఠ 'మేలవలవు' గ్రామ మారణకాండ ఉదంతం. 1996లో డిఎంకే నాలుగోసారి అధికారంలోకి వచ్చింది. వచ్చిన ఏడాదికే, 1997 జూన్ 30న మేలవలపు సర్పంచ్ మురుగేశన్, అతని తమ్ముడు, ఉపసర్పంచి, మరో నలుగురు అందరూ దళితులే హత్యకు గురయ్యారు. మేలవలపు గ్రామ పంచాయత్‌ను దళితులకు రిజర్వ్ చేయడం అదే మొదటిసారి. అయినా దళితులు 'ఎవ్వరూ' పోటీచేయరాదని తేవర్లు మొదలైన బహుజన కులాల వారు తీవ్ర అభ్యంతరం తెలిపారు. దళితులపై దాడులు చేశారు. గృహదహనాలు మొదలైన దురాగతాలకు పాల్పడ్డారు. వాటన్నిటినీ ఎదుర్కొని గెలిచిన బృందమది. తమకు ఎదురవుతున్న అడ్డంకులను చెప్పి, తగులబెట్టిన ఇళ్లకు పరిహారం కోరటానికి మదురై వెళ్లి, జిల్లా కలెక్టర్ ఇచ్చిన హామీలకే తబ్బిబ్బై, తిరిగొస్తుండగా వారు దారుణ హత్యాకాండకు గురయ్యారు. ప్రయాణిస్తున్న బస్సును ఆపి, వారిని బయటకు లాగి బాహాటంగా నరికేసారు! (విసికె తిరుమవలన్ అనే వ్యక్తి మదురైలోని అంబేద్కర్ నగర్‌లో ఆ ఏడుగురికి ఒక స్మారక చిహ్నాన్ని నిర్మించాడు). హంతకముఠాలోని 44 మందిపై విచారణ తర్వాత, 17మందికి యావజ్జీవ శిక్షలు మాత్రమే వేశారు. ఆ తీర్పుని, ముఖ్యంగా 24మంది విడుదలను ప్రభుత్వాలు సవాలు చేయలేదు. చేయకపోగా, శిక్షపడిన ముగ్గురిని 2008లో డిఎంకే, 13 మందిని 2019లో అన్నా డిఎంకే 'జైల్లో సత్ప్రవర్తనకు మెచ్చి', అన్నాదురై, ఎంజీఆర్‌ల జయంతుల సాకుతో విడుదల చేశారు! డబ్బు, కులం, సారా, ఇత్యాది ప్రలోభాలతో పాటు అధికార దుర్వినియోగంతో జరిపే ఎన్నికల తంతునే అతి పెద్ద ప్రజాస్వామ్యంగా చెలామణీచేసి, నిరంకుశత్వాన్ని నెరపుతున్న వ్యవస్థ మనది. నడిమి కులాల నయా భూస్వామ్య వర్గాల, పెత్తందార్ల, దళారీ పెట్టుబడిదారుల దోపిడీని, కులవివక్షనూ ప్రశ్నించే గొంతులు దాదాపు లేవు.

# ఇండియన్ కరెన్సీపై అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రించాలి



నరసరావుపేట జూన్ 30 ప్రజా పాలన ప్రతినిధి :ఇండియన్ కరెన్సీ పై అంబేద్కర్ చిత్రవటాన్ని ముద్రించాలని ఆంధ్ర ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కాల్వ రవి పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ ను కోరారు. బుధవారం సాయంత్రం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ కలసి శాలువతో సత్కరించారు. అనంతరం కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా ఆంధ్ర ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కాల్వ రవి మాట్లాడుతూ అంబేద్కర్ బొమ్మని ఇండియన్ కరెన్సీపై ముద్రించాలాని ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని వచ్చే అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చెయ్యాలని ఈ విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కలెక్టర్ ని కోరారు.భారత కరెన్సీ పై నవభారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి అణగారిన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అట్టడుగు స్థాయిలో ఎన్నో బాధలు అనుభవించి సామాజిక రుగ్మత నిర్మూలనకు కృషి చేసే విధంగా ఉన్నత చదువులు అందిపుచ్చుకొని ఎస్టి ఎస్సి బిసి మైనారిటీలకే కాక అగ్రవర్ణ పేదలకు మహిళలకు వృద్ధులకు విద్యార్థులకు కార్మిక కర్షక సంక్షేమానికి మరియు భారతదేశంలో ప్రతి పౌరుడికి ఉపయోగపడే విధంగా రాజ్యాంగ రచనలో పౌర హక్కులు ఆదేశిక సూత్రాలను పొందుపరిచారని, భారతదేశానికి రాజ్యాంగం అందించడం ద్వారా స్వాతంత్ర్య దేశానికి రాజ్యాంగ విలువలను పొందుపరిచారు. భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించడం ద్వారా స్వాతంత్ర్య దేశానికి ఒక దశ దిశ నిర్దేశించి ప్రజాస్వామ్య విలువలను ప్రపంచానికి తెలియజేసిన భారత రాజ్యాంగ శిల్పి ప్రజాస్వామ్య పరిరక్షకుడు మహా మేధావి ప్రఖ్యాత న్యాయవాది స్వాతంత్ర్య భారత మొదటి న్యాయశాఖ మంత్రి దళిత నాయకుడు తత్వవేత్త చరిత్రకారుడు రచయిత ఆర్థిక శాస్త్రవేత్త పండితుడు సంపాదకుడు విప్లవకారుడు బౌద్ధ ధర్మ పునరుద్ధరణ కర్తగా విఖ్యాతుడైన బాబాసాహెబ్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ స్మృతికి నివాళిగా భావితరాలు ఆయనను గుర్తించుకునే విధంగా ఆయన గొప్పతనాన్ని చాటేలా ఆ మహనీయుని బొమ్మను భారత కరెన్సీపై ముద్రించటం ఎంతైనా చరిత్రక అవసరం అని అన్నారు .ఈ అవసరాన్ని గుర్తించి దేశంలో ఎంతోమంది మేధావుల మదిలో ఈ ఆలోచన ఎప్పటి నుంచో మేదులుతుంది రిజర్వ్ బ్యాంక్ నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించిన అంబేద్కర్ భారత వానికి చేసిన అమూల్య సేవలకు నాడు నాణేలపై అంబేద్కర్ గారి బొమ్మను ముద్రించడం జరిగింది ఇదే తరహాలో భారత కరెన్సీ నోటుపై అంబేద్కర్ బొమ్మను ముద్రించాలని ఏకైక లక్ష్యంతో ఆంధ్ర ఎమ్మార్పీఎస్ మరియు అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాలతో పాటు విద్యార్థుల ఉద్యోగ సంఘాల సహకారంతో గతంలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడం జరిగింద ని అన్నారు. దేశంలో బడుగు వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మరియు విద్యార్థుల ఉద్యోగ సంఘాల కాన్నను తమరు గౌరవిస్తారని ఆశిస్తూ తమ అమూల్యమైన మద్దతు తెలియజేస్తారని ఎంతగానో ఆశిస్తున్నాను అధికారంలోకి వచ్చిన నాటి నుంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాక్షిగా సామాన్య ప్రజాధికానికి సంక్షేమ పథకాలను అందిస్తూ అణగారిన వర్గాలను అభివృద్ధి పదంలోకి నడిపిస్తూ మేనిఫెస్టో ప్రకటించిన విధంగా 90 శాతం సంక్షేమ ఫలాలు అందించిన మాట తప్పని మడమ తిప్పని దళిత పక్షపాతి ప్రియతమా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి కి మీ ద్వారా తెలియపరిచి వారి మద్దతు తెలిపే విధంగా కృషి చేయాలని మీ ద్వారానే సాధించాలని కోరుతూన్నా మని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్,యేసుపాదం, కుందా రాజేష్,శీలం మహి కుమార్,చిలక రాంబాబు,అశోక్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## శాప్ మాడ్యూల్స్ మరియు ఆపర్చునిటీస్ పై సెమినార్



చీరాల, జూన్ 30, ప్రజాపాలన : సెయింట్ ఆన్స్ లో యం.బి.ఎ విద్యార్థులకు శాప్ మాడ్యూల్స్ మరియు ఆపర్చునిటీస్ సెమినార్ నిర్వహించారని, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి సెక్రటరీ వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణ రావు, లు సంయుక్తంగా తెలిపారు. సెయింట్ఆన్స్ కళాశాలలో గురువారం యం.బి.ఎ చదువుతున్న విద్యార్థులకు, శాప్ మాడ్యూల్స్ మరియు ఆపర్చునిటీస్ పై సెమినార్ నిర్వహించారని, కళాశాల ప్రధాన అధ్యాపకులు మొయిద వేణుగోపాల రావు తెలిపారు. ఈ సెమినార్ కు బెంగుళూరు క్యాప్ జెమిని, సీనియర్ అసోసియేట్ పి.వెంకట సురేష్ బాబు ముఖ్య అతిధిగా పాల్గొన్నట్లు, యం.బి.ఎ విభాగాధిపతి డా.ఆర్. ఇమ్మానుయేల్ తెలిపారు. ఈ సెమినార్ నందు పి.వెంకట సురేష్ బాబు, శాప్ మాడ్యూల్స్ మరియు ఆపర్చునిటీస్ పై విద్యార్థులకు అవగా హన కల్పించారు. ఆధునిక కార్పోరేట్ రంగంలో శాప్ లో ఉపయోగిస్తున్న, ముఖ్యమైన ఫంక్షనల్ మాడ్యూల్స్ మరియు టెక్నికల్ మాడ్యూల్స్ గురించి తెలిపారు. శాఫ్ నేర్చుకునే విద్యార్థులకు,మల్టీనేషనల్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాల గురించి, అవగాహన కల్పించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసి,తగు సూచనలను, సలహాలను అందజేశారు. డా.యస్.చాంద్ బాషా కన్వీనర్గా వ్యవహరించిన,ఈ కార్యక్రమము లో యం.బి.ఎ విభాగ అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వైసిపి జిల్లా అధ్యక్షులు మోపిదేవిని కలిసిన మోజెస్



చీరాల, జూన్ 30, ప్రజాపాలన : బాపట్ల లో జరుగుతున్న వైసిపి ప్లీనరీ సమావేశంలో, ఎంపీ వైసీపీ బాపట్ల జిల్లా అధ్యక్షులు మోపిదేవి వెంకటరమణ ను, వైసిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ నీలం శ్యామ్యూల్ మోజెస్ కలిసారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలను తాను ఏ విధంగా నిర్వహించారో, మోపిదేవికి వివరించారు. ప్రభుత్వం పట్ల ప్రజలలో మంచి ఆదరణ ఉందని తెలియజేశారు. కార్యక్రమాలు బాగా నిర్వహించావంటూ, నీలం శ్యామ్యూల్ మోజెస్ ను, మోపిదేవి అభినందించారు.

## మిర్చి రైతు అప్పుల బాధ తాళలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య



చిలకలూరిపేట: 30-జూన్(ప్రజా పాలన (ప్రతినిధి) :నాదెండ్ల మండలంలోని సంక్రాంతిపాడు గ్రామానికి చెందిన ఈర్నేపు జోగులు (45) అనే దళిత రైతు 5 ఎకరాలు మిర్చి పంటను వేసి ఆ చెనుకు తెగులు సోకి నష్టం వాటిల్లటంతో, మిర్చి పంటకోసం చేసిన అప్పుల బాధ తాళలేక గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. సంక్రాంతిపాడు గ్రామ పార్టీ నాయకులు జోగులు మృతదేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఇప్పటికైనా ఈ ప్రభుత్వం జోగులు కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మృతునికి ఇరువురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారని తెలియజేశారు.

## జిల్లాలో నేడు జాబ్ మేళా కార్యక్రమం



రాజాపాలెం ప్రజాపాలన ప్రతినిధి : గ్రామీణ అభివృద్ధి సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యోగ కల్పన మరియు వ్యవసాయ అభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో తేదీన అనగా శుక్రవారం జాబ్ మేళా కార్యక్రమంగుంటూరు స్థానిక శ్రీ పోలేరమ్మ గుడి నందు ఉదయము 9 గంటల 30 నిమిషాల నుండి రెండు గంటల వరకు నిర్వహించబడును జాబు మేళాలో ఈ కింద సంస్థల్లో గల కాళీ నింపటకు జరుపబడును కావున ఈ కింద తెలిపిన విద్య అర్హతలు గల గ్రామీణ యువత యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా పథకం సంచాలకులు హరినాథరావు తెలిపారు వచ్చేటప్పుడు యువత యువకులు సంబంధిత విద్యా సర్టిఫికెట్స్ నక్కలు రేషన్ కార్డు ఆధార్ కార్డు పాస్ ఫోటో సైజ్ ఫోటోలు ఇంటర్వ్యూకు హాజరు కాగలరని సమాచారం కొరకు ఈ నెంబర్ ని సంప్రదించవలసిందిగా 6302096189/9247963073/ 0863-2950296 రాజుపాలెం గ్రామ సమైక్య ఏపిఎం సునీత తెలిపారు

## అడ్వకేట్‌లపై వృత్తి పన్ను వేయటాన్ని ఖండిస్తూ నిరసన ప్రదర్శన చేసిన న్యాయవాదులు



నందిగామ జూన్ 30 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం లో గురువారం నాడు ఉదయం రాష్ట్ర ప్రభుత్వం అడ్వకేట్లపై వృత్తి పన్నురూపంలో వసూలు చేయునున్న పన్నుల భారాన్నిఖండిస్తూ బార్ అసోసియేషన్ నంది గామ వారు చేస్తున్న నిరసన కార్యక్రమానికి స్థానిక తె దేపా నేతలతో కలిసి వారి నిరసన కార్యక్రమానికిమా జీ శాసనసభ్యురాలు తంగిరాల సామ్యసం ఘీభావం తెలియజేశారుప్రతి ఒక్క అడ్వకేట్ వద్ద నుంచి సంవ త్సర కాలమునకు 2,500 రూపాయలచొప్పున ఒకే సారి 6 సంవత్సరములకు 15 వేల రూపాయల వృత్తి పన్ను వసూలుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందన్నారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తెదేపా నాయ కులు తదితరులు పాల్గొన్నారు

## విజయసాయి రెడ్డి జన్మదిన వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే జగన్మోహన్ రావు ఎమ్మెల్సీ అరుణ్ కుమార్



తాడేపల్లి జూన్ 30 ప్రజాపాలన ప్రతినిధి: తాడేపల్లి లోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన రాజ్యసభ సభ్యులు %ు% పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వేణుంబాక విజయసాయిరెడ్డి జన్మ దిన వేడుకల్లో నందిగామ శాసనసభ్యులు మొండి తోక జగన్ మోహన్ రావుఎమ్మెల్సీ మొండితోక అ రుణ్ కుమార్ పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాం క్షలు తెలిపారు

## అర్హులైన పెన్షన్ దారులకు పెన్షన్ ఇవ్వాలి

**పివి రావు మాల మహానాడు కృష్ణ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు గోగులమూడి రాజు డిమాండ్**



పెనమలూరు,ప్రజాపాలన ప్రతినిధి : స్థానిక పివి రావు మాలమహానాడు కార్యాలయంలో గురువారం నాడు జరిగిన విలేకర్ల సమావేశంలో ఆ సంఘం కృష్ణ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు గోగులమూడి రాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని దళితవాడలో వృద్ధులు వితంతువులు మరియు వికలాంగులకు సంబంధించిన అర్హులైన నూతన పెన్షన్ దారులకు పెన్షన్ మంజూరు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో విఫలమైంది అని రాష్ట్ర ప్రభుత్వం అలవికాని హామీలు ఇచ్చి పార్టీ ప్రతిష్టను పెంచుకోవడానికి అప్పులు చేసి తమ పార్టీ మేనిఫెస్టో కొనసాగిస్తుంది రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు అమలు కోసం ప్రభుత్వ అధికారులు జీతాలు ఇచ్చే విషయం దగ్గర నుండి పేద ప్రజలకు అభివృద్ధి విషయంలో ఘోరంగా విఫలమైంది గ్రామీణ ప్రాంతంలో పదుల సంఖ్యలో పెన్షన్ కి అర్హులైన ప్టటికీ సంవత్సర కాలం నుండి వారికి పెన్షన్ మంజూరు చేయకపోగా ప్రజల నడ్డివిరిచే ల నిత్యావసర సరుకుల పెంచారని ఈ మూడు సంవత్సరములు ఎస్సీ ఎస్టీ లకు సంబంధించిన పథకాలు ఎత్తివేయటమేకాక గ్రామంలో ఎటువైపు చూసినా రోడ్లు డ్రైనేజీ పరిస్థితి అధ్వానంగా ఉందని ఎంతో మంది అర్హులైన పేదలకు పెన్షన్ ఇవ్వకపోగా పాత పెన్షన్ తీసి వేశారని ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామస్థాయి సర్వే చేయించి పెండింగ్లో ఉన్న పెన్షన్ దారులకు పెన్షన్ మంజూరు చేయాలని గోగులమూడి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్రె చిట్టిబాబు. పెనమలూరు నియోజకవర్గ అధ్యక్షుడు పైయర్ల రామకృష్ణ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గోవాడ బెర్నార్డ్ షా తదితరులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర సరిహద్దు భద్రత గురించి సమీక్ష సమావేశం



పల్నాడు జిల్లా బ్యూరో .జూన్ 30.(ప్రజాపాలన ప్రతినిధి) :పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ ఆదేశాల మేరకు తెలంగాణ పోలీస్ అధికారులతో లిఅంతరాష్ట్ర సరిహద్దు భద్రత గురించి సమీక్షలి నిర్వహించిన పల్నాడు జిల్లా పోలీస్ అధికారులు. తెలంగాణ రాష్ట్రం,నల్గొండ జిల్లా,వాడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పెన్నా సిమెంట్ అతిధి గృహము నందు నిర్వహించిన ఈ సమావేశంలో ఇరురాష్ట్రాల సరిహద్దుల్లో ఉన్న పోలీస్ స్టేషన్ల సంబంధిత పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఇరురాష్ట్రాల సరిహద్దుల మధ్య అక్రమ కార్యకలాపాల కట్టడి,నేరాల నియంత్రణ,కేసుల దర్యాప్తులో సహకారం,అత్యవసర సమయాలలో సహకారం,భద్రత చర్యలలో సహకారం మొదలగు వివిధ అంశాల గురించి అధికారులు చర్చించినారు. తరచుగా తలెత్తే అంతరాష్ట్ర పోలీస్ స్టేషన్ల సరిహద్దు సమస్యలను సామరస్యంగా,సానుకూల దృక్పథంతో పరిష్కరించుకోవాలని ఇరురాష్ట్రాల అధికారులు ప్రతిపాదించారు. ఈ కార్యక్రమంలో గురజాల డిఎస్పీ %దీవీ% జయరాం ప్రసాద్ ,దాచేపల్లి బిలాలుద్దీన్ ,గురజాల సీఐ ప్రభాకర్ ,నాగార్జున సాగర్,మాచవరం ఎస్సైలు అనిల్ కుమార్ రెడ్డి , కోటయ్య ,తెలంగాణ పోలీస్ అధికారాలు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆర్డిఓ కార్యా లయం ముందు నిరసన



నందిగామ జూన్ 30 ప్రజాపాలన ప్రతినిది:రాజస్థాన్ లోఉదయపూర్ ఒక టైలర్ ను పాకిస్థాన్లో ట్రైనింగ్ పొంది రాజస్థాన్ లో నివాసం ఉంటున్న కొంతమంది పాకిస్తాన్ ఉగ్రవాదులు జిహాద్ అంటూ మారువే షం లో టైలర్ వద్దకు వచ్చి పీక కోసి అతి దారుణంగా హ త్య చేశారుదానికి తోడు భారత ప్రధానమంత్రి మోడీ గారికి కత్తులు చూపుతు ప్రజల భయభ్రాంతులకు గు రి అయ్యేవిధంగా బెదిరింపులు చేస్తూ సోషల్ మీడి యా లో పోస్ట్ చేశారుఒక అమాయకుడిను హత్య చే యడమే కాకుండా భారత ప్రధానికి హెచ్చరిక జారీ చేయటం తీవ్రంగా ఖండిస్తున్నామనిరాజస్థాన్ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ హత్యను ప్రోత్సహించింది అనే అనుమానం వ్యక్తం అవుతుందనివెంటనే నిందితులను బహిరంగంగా ఉరి శిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ తహసిల్దార్ కి వినతి పత్రాన్ని అందజేశారుఈ కార్య క్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కేదార్నాథ్ శర్మ మాట్లాడుతూ హిందువులు చేతగాని వారి కాదు మే ము తలుచుకుంటే నీ కంటే బాగా పీకల కోయగలుగు తాం కాకపోతే మాకు మానవత్వం మంచి చెడులను తెలుసు మీలాగా పాకిస్తాన్ మతం లో నుండి మేము పుట్టలేదు అంటూ మండిపడ్డారు.

## ఔషధ వృక్ష మిత్ర అవార్డు అందుకున్న కొమ్మెర జాజి




కారంపూడి... జూన్30...ప్రజాపాలన.. ప్రతినిధి :ఔషధ వృక్షమిత్ర అవార్డు గ్రహీత కుమ్మెర జాజి గురువారం ఈపూరు మండలం కొచ్చర్ల గ్రామంలో స్వామి దయానంద సరస్వతి ఆశ్రమంలో ఔషధ వృక్ష మిత్ర అవార్డు ను కొమ్మెర జాజికి దయానంద ఆశ్రమం వారు అందజేశారు ఆశ్రమం వారు మాట్లాడుతూ కొమ్మెర జాజి అడవి తల్లిని అడవిలో వృక్షమును కాపాడుటకు ప్రతిరోజు అడవిలో ఒక రెండు గంటల పాటు వృక్షాలను పలకరించి వస్తారు అదేవిధంగా పిట్టలకు పిచ్చుకలకు ఆహార పదార్థాల లాంటి పదార్థములు ఆహారంగా వేస్తూ ఉంటారు మరియు కొన్ని సంవత్సరాలుగా ప్రకృతి పాఠశాల విద్యార్థులకు గవర్నమెంట్ పాఠశాలలో విద్యార్థులకు నల్లమల అడివి గురించి వృక్షాలు గురించి బోధనలు విద్యార్థులకు తెలియజేస్తున్నారు అదేవిధంగా గత కొన్ని నెలల క్రితం ప్రకృతి పాఠశాల పుస్తకాన్ని పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ కూడా కొమ్మెర జాజి అందజేశారు పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ అభినందనలు తెలియజేశారని దయానంద ఆశ్రమం వారు ఉన్నారు. ఔషధ వృక్షమిత్ర అవార్డు అందుకున్న కొమ్మెర జాజి ను మండలంలో ఉన్న ప్రజలు అభినందించారు.

## శివారు కాలనీల ప్రజలకు పది కోట్ల రూపాయల ఖర్చుతో మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశాం: ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



నరసరావుపేట.జూన్ 30. (ప్రజాపాలన ప్రతినిధి) :నరసరావుపేట శివారు కాలనీల ప్రజలకు మంచినీటి సౌకర్యం కొరకు పది కోట్ల రూపాయల ఖర్చుతో తాగునీటి సమస్య లేకుండా చేసామని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి బుధవారం సాయంత్రం నరసరావుపేట పట్టణంలోని 24వ వార్డ్ హరి కృష్ణ నగర్, పల్నాడు రోడ్డు ప్రాంతాల్లో పర్యటించారు. వార్డ్ లోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీఎం జగన్ , వైఎస్ రాజశేఖర రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం గడప గడపకు వెళ్లి మూడేళ్ల జగనన్న పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. డ్వాక్రా అక్క చెల్లెమ్మలతో సమావేశమై జరుగుతున్న మేలును వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఈ ప్రాంతంలో రూ.1.15 లక్షలతో సీసీ రోడ్లు, అందరికీ మంచినీరు ఇచ్చాము. శివారు ప్రాంతాలకు రూ.10 కోట్లతో మంచి నీరు అందించాం. ఎల్లో మీడియా సపోర్ట్ తో దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రజలు చాలా సానుకూలంగా ఉన్నారని, ఎన్ని సంక్షోభాలు ఎదురయినా సంక్షేమ పథకాలను అందించటంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెనకడుగు వేయలేద అని అన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించామని అన్నారు. ప్రతి వార్డులో ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి చేశామని అన్నారు చంద్రబాబు నాయుడు చెబుతున్న మాయమాటలు నమ్మొద్దని అన్నారు 24వ వార్డులో ఇళ్ల స్థలాలు ఉన్న నిరుపేదలకు పక్కా ఇల్లు నిర్మిస్తామని తెలిపారు అక్కడ ఉన్న హౌసింగ్ ఏఈకి ఆదేశాలు జారీ చేశారు ఇల్లు లేని ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 24 వ వార్డు ఇన్చార్జి సుబ్బారెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



చిలకలూరిపేట: 30-జూన్(ప్రజాపాలన ప్రతినిధి)పట్టణంలోని 22 వ వార్డు లో మున్సిపల్ కమిషనర్ గోవిందరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, తో పాటు పలువురు మున్సిపల్ సిబ్బంది పర్యటించడం జరిగింది. ప్రధానంగా శానిటేషన్ సమస్యలపై ప్రజలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డులో ఎప్పటికప్పుడు శానిటేషన్ సమస్యలు లేకుండా చూడాలని,మున్సిపల్ సిబ్బందిని ఆదేశాలిచ్చారు.



## ఏడవ వార్డులో మున్సిపల్ కమిషనర్ పర్యటన

నందిగామ జూన్ 30 ప్రజా పాలన ప్రతినిధి పట్టణం లోని ఏడో వార్డులో మున్సిపల్ కమిషనర్ జయరామ్ మున్సిపల్ చైర్ పర్సన్ మాడుగుల నాగరత్నమ్మ కలి సి వార్డులోని సమస్యలపై ప్రజలను అడిగి తెలుసు కున్నారు ఈ సందర్శనలో భాగంగా మంచినీటి స మస్య గురించి గురించి దోమల నివారణ గురించి సం బంధిత అధికారులతో చర్చించి సమస్య లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.

## 6వ వార్డులో మురికి కాలువలు పూడిక తీత పనులు చేపట్టిన పంచాయతీ సిబ్బంది



కంచికచర్ల జూన్ 30 ప్రజాపాలనప్రతి:నిధి , రాను న్న వ ర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని పంచాయతీ కార్య దర్శి కనగాల రవికుమార్ మురికి కాలువలు పూడికతీత పనులు చేపట్టడం జరిగింది. శుక్రవారం నాడు కంచి కచర్ల పంచాయతీ కార్యాలయంలో 6వ వార్డు ఇన్ చార్జి వైసిపి నాయకుడు దేవరకొండ గురవయ్య త మ వార్డు లో కాలువలు పూడికతీత పనులు చేపట్టక పోవడంతో కాలువలు నీరు పారుదల కాక నీరు నిల్వ ఉండటం వల్ల మురుగు కాల్వలు దోమలు నిలయం గా మరుతుంద సర్పంచ్ వేల్పుల సునీత ఉపసర్పం చ్ వేమా సురేష్ బాబు కార్యదర్శి కనగాల రవికుమా ర్ కు తెలియజేశారు. సర్పంచ్, ఉపసర్పంచ్ ఆదేశా లతో కార్యదర్శి, కనగాల రవికుమార్ సీనియర్ అసి స్టెంట్ వెల్లంకి రామారావు జూనియర్ అసిస్టెంట్ ఇల్లా సుబ్బారావు, బెజ్జం భుషణం, సుధాకర్ పారిశుద్ధ్య కార్మికులను వెంటపెట్టుకుని వెళ్లి పాత శివాలయం దగ్గర 6వ వార్డు సిఐ కార్యాలయం బజార్ లో ము రికి కాలువలు పూడికతీత పనులు తీయడం జరిగిం ది.మురుగు కాలువలు పారుదలు కాక నీరు రోడ్డు మీ దకు రావడం జరుగుతుందని ప్రజలు చాలా ఇబ్బం దులు పడుతున్నారని దేవరకొండ గురవయ్య తె లి యజేశారు. పారిశుద్ధ్య కార్మికులను వెంటపెట్టుకుని వె ళ్లి పాత శివాలయం దగ్గర మురికి కాలువలు పూడిక తీత పనులు తీయడం జరిగింది. అదేవిధంగా గ్రామం లో అని వార్డు లలో మురికి కాలువలు పూడికతీత ప నులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. రానున్న వ ర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని పంచాయతీ వారు ముం దు జాగ్రత్త చర్యగా కాలువలు తీయడం వల్ల వర్షాకా లంలో నీరు రోడ్డు మీదకు రాకుండా,కాలువలు పారు దలు అయే విధంగా కాల్వలు అన్నిటిని పూడికతీత పనులు చేపట్టాలని ప్రజలు పంచాయతీ వారిని కోరు తున్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కనగాల రవి కుమార్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్ వెల్లంకి రా మారావు ఇల్లా సుబ్బారావు, దేవరకొండ గురవయ్య బెజ్జం భుషణం, సుధాకర్ వంగా శ్రీనివాసరావు పాల్గొ న్నారు.

## 3 సెంట్లు భూకబ్జా

**నా దగ్గర డాక్యుమెంట్ ఉన్నాయి అంటూ.. బాధితుడు కొల్లం సంపత్ ఆవేదన...**



గోకవరం ప్రజా పాలన ప్రతినిధి జూన్ 30 :తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలో. కొల్లం సంపత్ కుమార్ కు చెందిన మూడు సెంట్ల భూమిలో కొంతమంది వ్యక్తులు దౌర్జన్యంగా సిమెంటు స్తంభాలను పాతి భూమిని కబ్జా చేసే ప్రయత్నాలు చేశారు. విషయం తెలుసుకున్న సంపత్ కుమార్ వెంటనే మండల అధికారి అయిన తహసీల్దార్ ను సంప్రదించారు. సంపత్ కుమార్ పేరు పై ఉన్న 3 సెంట్ల డాక్యుమెంట్స్ ని పరిశీలించారు. సర్వేకు ఆర్ ఐ నీ పంపిస్తానని మాట ఇవ్వడంతో.. సంపత్ తన ఇంటికి వెళ్లిపోయారు. వారం రోజులు గడిచినా ఆర్ ఐ సర్వే కు వెళ్లకపోవడంతో. కబ్జాదారులు మరికొన్ని సిమెంట్ స్తంభాలను తీసుకువచ్చి స్థలం లో పాతడం జరిగింది. గోకవరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి స్థానిక ఎస్సై ను కలిసి విషయాన్ని వివరించారు. తాహసిల్దార్ కు ఎస్సై ఫోన్ చేయగా మీటింగ్ లో ఉన్నాను తర్వాత చేయండి అని సమాధానం ఇచ్చారు. అసలు గోకవరం లో భూకబ్జాలు ఎంత వరకు వెళుతుందో చూడాలి.

## గుడివాడ పట్టణంలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గుడివాడ ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో సిపిఎం పార్టీ నాయకులు నిరసన





గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూన్ 30:ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గుడివాడ ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన ధర్నా నిర్వహించారు. జనం కోసం సిపిఎం కార్యక్రమంలో భాగంగా తమ దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు విన్నవించుకున్న లాభం లేకపోవడంతో, ప్రజా సమస్యల పరిష్కారానికై నేడు ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిపిఎం పార్టీ నాయకులు ఆర్సిపి రెడ్డి చెప్పారు. సమస్యల పరిష్కారానికై ఆర్డీవో కార్యాలయ అధికారులకు , సిపిఎం నేతలు మొమారాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి లక్ష్మణ రావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకుడు రేపాని కొండ, ఐద్వా కార్యదర్శి రజిని, సిపిఎం మహిళా విభాగ నాయకురాలు బి.వి అరుణ తదితరులు పాల్గొన్నారు.

# విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజును స్ఫూర్తిగా యువత తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా




మచిలీపట్నం కలెక్టరేట్ జూన్ 30 ప్రజాపాలన : స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు చరిత్ర భావి తరాలతో పాటు..ప్రపంచానికి తెలిసేలా 125వ జయంతి ఉ త్సవాలు ఘనంగా నిర్వహించడం యావత్ తెలుగు ప్రజలందరికి ఎంతో గర్వకారణమని యువత ఆ వీరుడిని స్ఫూర్తిగా తీసుకోవాలని కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు. గురువారం ఉదయం స్థానిక కోనేరు సెంటర్ లో అల్లూరి సీతారామరాజు 125 వ జయంతి వేడుకలలో భాగంగా యువజన సంక్షేమ, గిరిజన సంక్షేమ, విద్యా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో వివిధ కళాశాల విద్యార్థిని విద్యార్థులు 100 అడుగుల జాతీయ పతాకాన్ని ఐక్యంగా చేతబూని కోనేరు సెంటర్ నుండి బస్టాండ్ వరకు జోహార్ అల్లూరి సీతారామరాజు అంటూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ ఎంతో క్రమశిక్షణతో కొనసాగింది . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.తొలుత అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు 1897 జూలై 4 - 1924 మే 7 మధ్య కాలంలో ఒక మహోజ్వల శక్తిగా వెలుగొందరని అన్నారు. ఆ మహనీయుడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం అని అన్నారు. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన 27 ఏళ్ల వయస్సులోనే ప్రాణత్యాగం చేసిన విప్లవజ్యోతి అల్లూరి అని తెలిపారు.ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జూన్ 27 నుంచి జూలై 4వ తేదీ వరకు స్వాతంత్ర్య సమర యోధుడు అల్లూరి త్యాగాన్ని చాటి చెప్పేలా వేడుకలు ఉంటాయని చెబుతూ, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి సాయుధ విప్లవాన్ని ఉధృతం చేసిన గొప్ప దేశభక్తుడు అల్లూరి సీతారామరాజు అని అభివర్ణిం చారు. బ్రిటీష్ పాలకులను, సైన్యాన్ని తన కార్యకలాపాలతో భయభ్రాంతులకు గురిచేసిన తీరు బ్రిటిష్ ప్రభుత్వంలో భయాందో ళనకు గురి చేసిందని చెప్పారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు దేశభక్తి స్ఫూర్తి భారతీయ జాతీయవాదం జ్వాలలను రేకెత్తించిందని, దేశంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేపట్టేందుకు అనేకమందిని ప్రేరేపించిందని కలెక్టర్ గుర్తుచేశారు. భారతీయుల గుండెల్లో ఇప్పటికీ మరువలేని వీరుడుగా నిలిచిపోయారని ఆయన శ్లాఘించారు.ఈ కార్యక్రమంలో మచిలీపట్నం రెవిన్యూ డివిజనల్ అధికారి ఐ. కిషోర్, మచిలీపట్నం తహశీల్దార్ సునీల్ బాబు, యూత్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సిఇఓ శ్రీనివాస్, జిల్లా విద్యా శాఖాధికారిణి తాహెరా సుల్తానా, గిరిజన సంక్షేమ శాఖాధికారి ఫణి ధూర్జటి , జిల్లా క్రీడాభివృద్ధి అధికారిణి కె. ఝాన్సీ లక్ష్మి, ఎస్ ఎస్ ఆర్ కె శాస్త్రి, ఎస్. గంగాధర్ , మోహనరావు , బి.రమే ష్ కుమార్, టి. వాణి, వి.నాంచా రయ్య తదితర వ్యాయమ ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

## రీసర్వే వేగవంతానికి చర్యలు తీసుకోవాలి: కలెక్టర్ పి.రంజిత్ బాషా



మచిలీపట్నం కలెక్టరేట్ జూన్ 30 ప్రజాపాలన :జిల్లాలో వైయస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష పథకం అమలులో భాగంగా రీసర్వే ప్రక్రియ వేగవంతానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.మచిలీపట్నం గురువారం మధ్యాహ్నం ప్రత్యేక కార్యదర్శి, రాష్ట్ర భూపరిపాలన కమీషనర్ (సీసీఎల్ల) జి.సాయిప్రసాద్ జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పాల్గొన్నారు. రీసర్వే ప్రక్రియకు తీసుకుంటున్న చర్యలపై సీసీఎల్ఎ జిల్లాల వారీగా సమీక్షించారు. జిల్లాలోని రీసర్వే వివిధ దశల పనుల పురోగతిపై కలెక్టర్ సీసీఎల్ఎక్కు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వైయస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష పథకం కింద జిల్లాలో ఫేజ్-1ఏలో మచిలీపట్నంలోని పొట్లపాలెం, గుడివాడ డివిజన్లోని మెరకగూడెం రెండు గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్ట్ కింద చేపట్టిన రీసర్వే పనులు పూర్తయ్యాయన్నారు. ఫేజ్-1బీలో 18 గ్రామాల్లో రీసర్వే పనులు చేపట్టగా వాటికి గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తయ్యిందని, 15 గ్రామాల్లో గ్రౌండ్ వాలిడేషన్ ప్రక్రియ పూర్తయ్యిందన్నారు. 11 గ్రామాలకు పదమూడవ నోటిఫికేషన్ ఇచ్చారని, ఇంకా 4 గ్రామాలకు పదమూడవ నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉందన్నారు. ఫేజ్-1సీలో 73 గ్రామాలకు రీసర్వే పనులు చేపట్టామని, 27 గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్, 4 గ్రామాల్లో గ్రౌండ్ వాలిడేషన్ ప్రక్రియలు పూర్తయ్యాయని, రెండు గ్రామాలకు పదమూడవ నోటిఫికేషన్ ఇచ్చామని అన్నారు. పెండింగ్ లో ఉన్న మిగతా గ్రామాలకు రీసర్వే ప్రక్రియ సకాలంలో పూర్తిచేసే విధంగా అధికారులకు ఆదేశాలు జారిచేశామన్నారు.ఈ వీడియోకాన్ఫరెన్స్లో జాయింట్ కలెక్టర్ఆర్.మహేష్ కుమార్, ల్యాండే సర్వే ఏడీ గోపాల్రాజ్, తహసీల్దార్ ఎం.హరినాద్ పాల్గొన్నారు.

## బిసి నగర కమిటీ నియమించిన బీసీ సంఘం



మచిలీపట్నం టౌన్ జూన్ 30 ప్రజాపాలన : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన బిసి నాయకుడు బోను దుర్గా నరేష్.మచిలీపట్నం గురువారం స్థానిక ఈడేపల్లి జిల్లా బి.సి సంక్షేమ సంఘ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో బిసి నగర కమిటీ, యువజన అధ్యక్షులను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ బోను దుర్గ నరేష్ మాట్లాడుతూ మచిలీపట్నం లో బీసీ సంక్షేమ సంఘం అంటే గుర్తుకు వచ్చేది శేకుబోయిన సుబ్రహ్మణ్యం అన్నారు. కృష్ణా జిల్లా బీసీ సంఘం అధ్యక్షునిగా సుబ్రహ్మణ్యం కొనసాగుతారని పేర్కొన్నారు.శేకుబోయిన ఆధ్వర్యంలో పటిష్టమైన బీ.సీ కమిటీలను నియమించాలని బోను ఆకాంక్షించారు.బీసీల హక్కుల సాధన కోసం ఆర్. కృష్ణయ్య స్ఫూర్తితో తామంతా ఉద్యమించడానికి సిద్ధమన్నారు. అన్ని రంగాల్లో బీ.సీ లను ముందుకు తీసుకువెళ్ళడానికి పోరాడుతామన్నారు. బీ.సీల గళం వినిపించే విధంగా కృష్ణయ్యను రాజ్యసభకు ఎంపిక చేసినందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలుపుకోన్నారు. శేకుబోయిన మాట్లాడుతూ దుర్గా నరేష్ నాయకత్వంలో బీ.సీ సంక్షేమ సంఘం మరింత బలోపేతం కానుందన్నారు. పట్టణ మహిళా అధ్యక్షురాలు అమ్మి రెడ్డి రజిని మాట్లాడుతూ బీసీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అందుకోసం బీసీ యువత ముందుకు రావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అనంతరం దుర్గ నరేష్ నగర, యువజన కమిటీ లకు నియామక పత్రాలను అందజేశారు. నగర అధ్యక్షులు గా తోట బాబు, ఉపాధ్యక్షులుగా ధనికొండ చిన్ని, ప్రధాన కార్యదర్శిగా జోగి శివ, ట్రెజరర్ ఉప్పు తల కోటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులుగా మారగాని రేణు, యువజన అధ్యక్షులు గా ఉప్పతల పూర్ణ లు నియమితులయ్యారు. కార్యక్రమంలో వేముల బుజ్జి, బత్తుల రమేష్, ఫణి కుమార్, తదితర బిసి నాయకులు పాల్గొన్నారు.

## రీసర్వే వేగవంతానికి చర్యలు తీసుకోవాలి: కలెక్టర్ పి.రంజిత్ బాషా



మచిలీపట్నం కలెక్టరేట్ జూన్ 30 ప్రజాపాలన :జిల్లాలో వైయస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష పథకం అమలులో భాగంగా రీసర్వే ప్రక్రియ వేగవంతానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం ప్రత్యేక కార్యదర్శి, రాష్ట్ర భూపరిపాలన కమీషనర్ (సీసీఎస్ఏ) జి.సాయిప్రసాద్ జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పాల్గొన్నారు. రీసర్వే ప్రక్రియకు తీసుకుంటున్న చర్యలపై సీసీఎల్ఎ జిల్లాల వారీగా సమీక్షించారు. జిల్లాలోని రీసర్వే వివిధ దశల పనుల పురోగతిపై కలెక్టర్ సీసీఎల్ఎకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వైయస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష పథకం కింద జిల్లాలో ఫేజ్-1ఏలో మచిలీపట్నంలోని పొట్లపాలెం, గుడివాడ డివిజన్లోని మెరకగూడెం రెండు గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్ట్ కింద చేపట్టిన రీసర్వే పనులు పూర్తయ్యాయన్నారు. ఫేజ్-1బీలో 18 గ్రామాల్లో రీసర్వే పనులు చేపట్టగా వాటికి గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తయ్యిందని, 15 గ్రామాల్లో గ్రౌండ్ వాలిడేషన్ ప్రక్రియ పూర్తయ్యిందన్నారు. 11 గ్రామాలకు పదమూడవ నోటిఫికేషన్ ఇచ్చారని, ఇంకా 4గ్రామాలకు పదమూడవ నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉందన్నారు. ఫేజ్-1సీలో 73 గ్రామాలకు రీసర్వే పనులుచేపట్టామని, 27 గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్, 4 గ్రామాల్లో గ్రౌండ్ వాలిడేషన్ ప్రక్రియలు పూర్తయ్యాయని,రెండు గ్రామాలకు పదమూడవ నోటిఫికేషన్ ఇచ్చామని అన్నారు. పెండింగ్ లో ఉన్న మిగతా గ్రామాలకు రీసర్వే ప్రక్రియ సకాలంలో పూర్తిచేసే విధంగా అధికారులకు ఆదేశాలు జారీచేశామన్నారు.ఈ వీడియోకాన్ఫరెన్స్లో జాయింట్ కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, ల్యాండే సర్వే ఏడీ గోపాల్రాజ్,తహసీల్దార్ ఎం.హరినాద్ పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూన్ 30:పట్టణంలోని రైతు బజార్ వద్ద గల షా గులాబ్ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో గత 45 రోజులుగా విద్యార్థిని విద్యార్థులకు జరుగుతున్న వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు గురువారంతో విజయవంతంగా ముగిశాయి. 45 రోజులుగా వివిధ అంశాల్లో శిక్షణ తీసుకున్న విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో ఉ త్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు, శిక్షణ పూర్తి తీసుకున్న విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. మే నెల 15వ తేదీన ప్రారంభమైన శిక్షణ తరగతుల్లో నిపుణులచే 15 అంశాల్లో శిక్షణ ఇచ్చామని లైబ్రేరియన్ రమాదేవి తెలియజేశారు. గ్రంథాలయ సంస్థ నిర్వహించిన శిక్షణా తరగతులు విద్యార్థుల జీవన క్రమంలో ఎంతో ఉపయోగపడతాయని సాహితీవేత్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు నిమ్మగడ్డ వెంకట రామకృష్ణ, బలుసు శంకర్రావు, డి ఆర్ బి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ శ్రేణులకు వైసిపి పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను ధన్యవాదాలు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూన్ 30 : గుడివాడ నియోజక వర్గ వైసిపి కార్యాలయంలో పార్టీ నాయకుల మీడియా సమావేశం నిర్వహించారు.తొలుత గుడివాడ నియోజకవర్గ వైసిపి ప్లీనరీ సమావేశాలు విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు వైసిపి పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను ధన్యవాదాలు తెలిపారు. బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కొడాలి నాని పై టిడిపి నేతల వ్యాఖ్యలను వైసిపి నాయకులు ఖండించారు, మరోసారి ఇలా మాట్లాడితే ఊరికినే ప్రసక్తి లేదని హెచ్చరించారు. టిడిపి నాయకులు ఛాలెంజ్ లు విసరడం మాని, రేపు అంగలూరులో జరగబోయే చంద్రబాబు మహానాడులో టిడిపి అభ్యర్థి పేరును ప్రకటించాలని పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో రూరల్ మండల వైసిపి అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్,ఎంపీపీ పెయ్యల అదాం,పార్టీ నాయకులు మండలి హనుమంతరావు, ఎంవి నారాయణ రెడ్డి, పాలేటి చంటి, నగుళ్ళ సత్యనారయణ, అగస్త్యరాజు కృష్ణమోహన్,రమణ కుమార్,తదితర నేతలు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాలు చేస్తున్న విష ప్రచారాన్ని రాష్ట్ర ప్రజానీకం తిప్పి కొట్టాలి: కొడాలి నాని



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూన్ 30: గుడివాడ పట్టణం రాజేంద్రనగర్ లోని ఆయన స్వగృహంలో ఎమ్మెల్యే నాని ప్రజల నుండి సమస్యల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా గుడివాడ పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు ప్రజానీకం సమస్యలను ఎమ్మెల్యే కొడాలి నాని దృష్టికి తీసుకువచ్చారు. గుడ్లవల్లేరు మాజీ ఎంపీపీ కోగంటి ధనంజయ, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎం వి నారాయణరెడ్డి, నియోజకవర్గ ప్రముఖులు పలు సమస్యలను ఎమ్మెల్యే నాని దృష్టికి తీసుకురాగా న్యాయబద్ధమైన సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తనను కలిసిన వారికి కొడాలి నాని హామీ ఇచ్చారు. ప్రజా శ్రేయస్సే వైసీపీ ప్రభుత్వ ధ్యేయమని, ప్రజానీకా అభ్యున్నతికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రతి పనికి అడ్డంకులు సృష్టించేలా ప్రతిపక్షాలు విషపూరిత రాజకీయాలు చేస్తున్నాయని ఎమ్మెల్యే నాని మండిపడ్డారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి బ్రహ్మరథం పడుతున్న పెదపూడి గ్రామ ప్రజలు



పామర్రు,ప్రజాపాలన ప్రతినిధి జూన్ 30: మొవ్వ మండలంలోని పెదపూడి గ్రామంలో ప్రతి గడప వద్దకు వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు కొనసాగుతూ, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పని తీరుపై హర్షం- సంతృప్తి వ్యక్తం చేస్తున్న మహిళలు,ప్రజలు అని చెబుతూ చిరునవ్వుతో పలకరిస్తూ ముందుకు కొనసాగుతున్న పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు,వివిధ శాఖల అధికారులు,నాయకులు, కార్యకర్తలు,మరియు అభిమానులు..

## చందోలు గ్రామ వైసీపీ అధ్యక్షుడిగా అమీర్ ఖాన్



పిట్టలవాని పాలెం(ప్రజాపాలన): చందోలు గ్రామ వైసీపీ అధ్యక్షుడిగా అమీర్ ఖాన్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో చురుకైన నమ్మకమైన కార్యకర్త స్థాయి నుండి నాయకత్వ స్థాయికి ఎదిగిన అమీర్ ఖాన్ వ్యక్తిగతంగా మృదుస్వభావిగా పార్టీవ్యక్తిగా గుర్తింపు పొందారు.అమీర్ ఖాన్ సేవలకు గుర్తింపుగా మండల వైసీపీ కన్వీనర్ షేక్ బాజీ ఆయనను పార్టీ గ్రామ అధ్యక్షుడిగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అమీర్ ఖాన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో గ్రామస్థాయి పదవిని అప్పగించేందుకు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తూ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని తెలిపారు.

## పట్టుదల, కఠోర శ్రమ విజయానికి సోపానాలు



గుంటూరు జూన్ 30.(ప్రజాపాలన ప్రతినిధి): పట్టుదల, కఠోర శ్రమతో రాణిస్తే జీవితంలో ఎంతటి లక్ష్యాన్నైనా చేధించవచ్చని గుంటూరు, టోబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు వెల్లడించారు. విజ్ఞాన్ డిగ్రీ, పీజీ కళాశాలలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులకు నిర్వహించిన ఆత్మీయ సత్కార కార్యక్రమానికి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గుంటూరు, పలకలూరురోడ్డులోని కళాశాల ప్రాంగణంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. కళాశాలలో మొత్తం 150మంది ప్రముఖ బహుళజాతి సంస్థల్లో ఉద్యోగాలు సాధించారు. వారి తల్లిదండ్రులకు సత్కార కార్యక్రమం జరిగింది. శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఉద్యోగాలు స్యాధించడంతో ఆగిపోకుండా, మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. విజ్ఞాన్ సంస్థల అధినేత లావు రత్తయ్య మాట్లాడుతూ.. తల్లిదండ్రులను గౌరవించుకోవడం మన సాంప్రదాయమని తెలిపారు. పిల్లల ఎదుగుదలే అసలై ఆనందంగా తల్లిదండ్రులు భావిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి. అనురాధ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంధాలయంను సందర్శించిన ప్రసన్న కుమార్



చిలకలూరిపేట: 30-జూన్(ప్రజా పాలన ప్రతినిధి) పౌర గ్రంధాలయ శాఖ - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంచాలకులు ప్రసన్న కుమార్ గురువారం ఉదయం -చిలకలూరిపేట శాఖ గ్రంధాలయం ను సందర్శించారు, వేసవి శిక్షణ శిబిరం ను పర్యవేక్షణ చేసి విద్యార్థులు నేర్చుకున్న విషయాలను అడిగి తెలుసు కుని సంతృప్తి ని వ్యక్త పరిచారు .కొందరి విద్యార్థుల కు బహుమతి ప్రధానము చేశారు. పత్రికేయులతో, విషయనిపుణులు తో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ రాష్ట్రము లో శిక్షణ శిభిరా లు విజయవంతం గా జరుగుతున్నా యని అన్నారు. పలువురి మన్ననలు పొందాయీ అన్నారు, పిల్లలు లో నైతిక విలువ పొందే విదంగా కథలు చెప్పి పఠనా సక్తి ని పెంపోంది చారని తెలిపారు. పిల్లలు లో వున్న సృజనా త్మాకత వెలికి వొచ్చాయని తెలిపారు. గ్రంధాలయ సిబ్బంది కి పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు కాపూరి రమాదేవి, సిబ్బంది నాగూర్ మీరావలి, సరోజిని, సాంబిరెడ్డి వున్నారు.

## విద్యార్థులకు బహుమతులు అందజేసిన మున్సిపల్ చైర్మన్



చిలకలూరిపేట 30-జూన్(ప్రజా పాలన ప్రతినిధి) గత 45 రోజులుగా స్థానిక శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ కాయక్రమం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని హాజరై వివిద పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు విడదల సాంబశివరావు, అధ్యక్ష కార్యదర్శిలు డా.పి.వి.సుబ్బారావు, దార్ల బుజ్జిబాబు, సిడిపిఓ మాణిక్యరావు, గ్రంథాలయ అధికారి కాపూరి రమాదేవి, నాగూర్ మీరా వలి, సరోజిని , సాంబిరెడ్డి తదితరులున్నారు.

# సామాన్యుడి పక్షాన గళం విప్పడానికే జనవాణి-జనసేన




పామర్రు,ప్రజాపాలన ప్రతినిధి జూన్ 30: పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకుని.. వారి పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు సామాన్యుడి పక్షాన గళం విప్పేందుకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేపట్టిన జనవాణి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రజానీకం, ముఖ్యంగా మన పామర్రు నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జనసేన పార్టీ తరఫున కోరుతున్నాం. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విజయవాడ బందరు రోడ్డులోని మాకినేని బసవపున్నయ్య భవనంలో పవన్ కళ్యాణ్ ప్రత్యక్షంగా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలపై అర్జీలు స్వీకరిస్తారు. పార్టీ ప్రతినిధులు సమస్యను స్వీకరించిన రసీదు ఇచ్చి అదే రోజు సాయంత్రానికల్లా సంబంధిత అధికారులకు సమస్య చేరవేస్తారు. మరుసటి రోజు సమస్య పరిష్కారం అయ్యేలా పార్టీ కార్యాలయం నుంచి ఫాలో అప్ చేస్తారు. రాజకీయాలకు అతీతంగా సామాన్యుడికి అండగా నిలబడేందుకే జనసేన పార్టీ అధ్యక్షుల ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సామాన్యుడికి అండగా నిలిచేందుకే జనసేన పార్టీ ఆవిర్భవించింది.ఎన్నికల్లో గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ప్రజా సమస్యలపై పోరాటం చేసే నిఖార్సయిన నాయకుడు పవన్ కళ్యాణ్,అందుకే జనసేన పార్టీ స్థాపించిన నాటి నుంచి ఎన్నో సమస్యలు ఆయన చెంతకు వచ్చాయి. నాడు టీడీపీ ప్రభుత్వంలో ఉండీ ప్రభుత్వం తప్పు చేస్తున్నప్పుడు ఎత్తి చూపి ప్రజల పక్షాన నిలిచారు. నేడు ఇసుక సమస్య దగ్గర నుంచి అధ్వాన్నంగా మారిన రహదారుల వరకు, నేడు ఆత్మహత్య చేసుకుంటున్న కౌలు రైతుల వరకు అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉన్నారు. ఇప్పుడు ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారమే ధ్యేయంగా జనవాణి %--% జనసేన భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించారు. వాస్తవానికి గతంలో ముఖ్యమంత్రులు వారంలో ఒక రోజు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు ఆలకించే వారు. మన ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి గాని, వారి ఆమాత్యులకు గాని, శాసనసభ్యులకు గాని అంత తీరిక లేదు. గడప గడపకు కార్యక్రమాన్ని ప్రజలు సమస్యలు చెప్పుకునే వీలు లేకుండా పోలీసులను పెట్టుకుని చేస్తున్నారు. ఇప్పుడిప్పుడే తాడేపల్లి ప్యాలెస్ నుంచి బహిరంగ సభల కోసం బయటకు వస్తున్న ముఖ్యమంత్రి వేల మంది పోలీసుల భద్రతా వలయంలో ఆ కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నారు. లక్షల కోట్ల రూపాయిలు అప్పులు తెచ్చి ప్రజల ధనాన్ని వారికి పంచి పెడుతూ... ప్రభుత్వ కార్యక్రమాలను రాజకీయ వేదికగా మార్చి పవన్ కళ్యాణ్ మీద విషం కక్కుతున్నారు. అంతకన్నా దౌర్భాగ్యం ఏముంటుంది?అందుకే రాజకీయాలకు అతీతంగా.. ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారమే లక్ష్యంగా పవన్ కళ్యాణ్ జనవాణి జనసేన భరోసా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పామర్రు నియోజకవర్గం ప్రజలంతా ఆ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని సమస్యలు పవన్ కళ్యాణ్ చెంతకు తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని కోరుతున్నాం,ఈ కార్యక్రమంలో పామర్రు మండల అధ్యక్షులు గుంపా గంగాధర్ రావు, రాపర్ల ఎంపీటీసీ సభ్యులు కూనపరెడ్డి సుబ్బారావు, కృష్ణాజిల్లా కార్యదర్శి కాకి ఝాన్సీ, పామర్రు మండల ఉపాధ్యక్షులు రాయవరపు శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శులు మంచాల అనిత, తాడిశెట్టి సంధ్య, ఏనుగు వెంకటరత్నం,మేక రామారావు, కిట్టు, సాత్విక, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

# మాలేపాటి అభ్యర్ధి అయితే ముచ్చటగా మూడోసారి ప్రతాప్ రెడ్డి విజయం తధ్యం.. ఆ పార్టీ శ్రేణులు ధీమా

## తెదేపాలో ధీటైన అభ్యర్ధి లేకపోతే సీటు హుష్ కాకే!



కావలి: జూన్ 30 ప్రజాపాలన ప్రతినిధి :రాష్ట్ర వ్యాప్తంగా జగన్ ప్రభుత్వం పై తీవ్ర అసంతృప్తి ఉండగా ఇదే అదునుగా భావించిన ప్రతి పక్ష తెలుగు దేశం పార్టీ పట్టు సాగించే పని లో ఉండగా కావలి నియోజక వర్గంలో మాత్రం ఇందుకు భిన్నంగా ఉంది. అందివచ్చిన అవకాశాన్ని సొమ్ము చేసుకోవడంలో ఇంఛార్జి గా బాధ్యతలు చేపట్టిన మాలేపాటి సుబ్బా నాయుడు ఇందుకు భిన్నంగా వ్యవహ రిస్తూ కేవలం ఓదార్పులు ఆశీర్వాదాలకు పరిమితం అయ్యారని సర్వత్రా విమర్శలు వినవస్తున్నాయి. మాలేపాటే రాబోవు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైఎస్సార్ సీపీ అభ్యర్థి ప్రతాప్ కుమార్ రెడ్డి ముచ్చటగా మూడో దఫా యం యల్ ఏ కావడం ఖాయం అని ఆ పార్టీ శ్రేణులు సంబర పడిపోతున్నారు. తెలుగు దేశం పార్టీ అది నాయకత్వం మేలుకోకపోతే కావలి సీటు హుష్ కాకి అవుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇలా ఉండగా మాలేపాటి నీ మండల స్థాయి నాయకుడిగా భావిస్తున్నారే కానీ నియోజక వర్గ నాయకుడుగా ఆ పార్టీతో పాటు ఇతర పార్టీల నాయకులుబావించడంలేదు. అలాగే సొంత మండలం వై సీ పీ నాయకులు సహితం పంచాయతీకీ ఎక్కువ మండలానికి తక్కువ అని విమర్శించినా ఇందుకు స్పందించిన దాఖలాలు లేవు. రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఓ దఫా మాజీ యం ఎల్ ఏ లు విష్ణు వర్ధన్ రెడ్డి వంటెరు వేణు గోపాల రెడ్డిల సహకారంతో ను మరో దఫా ఫ్యాన్ గాలికి యం ఎల్ ఏ కాగా ఈ దఫా రాజ్య సభ సభ్యుడు బీదా మస్తాన్ రావు ఆశీస్సులు తోపాటు బలహీనమైన మాలెపాటి పై సునాయాసంగా ముచ్చటగా మూడో దఫా భారీ మెజారిటీతో యం ఎల్ ఏ కావడం ఖాయం అని ఆ పార్టీ శ్రేణుల్లో రెట్టింపు ఉచ్చాహం నెలకొనింది. మాలేపాటీ ఇంఛార్జిగా ఉండాలంటూ కలుగొళ్ల శాంభవికీ మొక్కులు తీర్చుకునే స్థాయి కనపడుతుంది. టీడీపీ ఇంఛార్జి ఉన్న మాలేపాటి విష్ణు వర్గీయులు బీదా వర్గంలో ఉన్న వారిని పార్టీ లో కి ఆకర్షించ డంలో దృష్టి సారించిన దాఖలాలు కనుచూపు మేరలో లేవు .అలానే పార్టీలో ఉన్న గ్రూపు తగాదాలను నివారించిన పరిస్థితి లేదు. దీంతో సొంత పార్టీ వారు కొంత మంది పార్టీ కార్యక్రమంలో పాల్గొనకుండా దూరం పాటిస్తున్నారు. మరో వైపు మాలెపాటి కేవలం ఇంఛార్జి బాద్యతలు తాత్కాలికమని రానున్న ఎన్నికల్లో ధీటైన అభ్యర్థి రంగంలో ఉండబోతున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది .ఇదే విధంగా జరిగితే కావలి అసెంబ్లీ స్థానం కోల్పోవడం ఖాయం. యమ్ ఎల్ ఏ ల పనితీరు పై జగన్ సర్వేలో నెల్లూరు కావలి లలో జీరో పరసెంటేజ్ లో ఉన్నారని 6 మాసల్లో చక్కబెట్టు కోక పోతే టిక్కెట్టు మార్పు ఉంటుందని సంకేతాలు ఉన్నట్లు సమాజిక మాజ్య మాల్లో రావడం యం యల్ ఏ కీ నిరాశ కలిగించినా మరో వైపు బలహీన మైన మాలేపాటి ఉంటే పడిన గ్రాఫ్ లేస్తుంది అని అలాంటి సర్వేలు పని చేయవని మాలేపాటి ఉండగా తన విజయానికి దోకా లేదని విశ్వాసంతో వై సీ పీ నాయకులు ఉన్నారు. అలాగే అధికార పార్టీ అండదండలతో గ్రావెల్ ఇసుక మాఫియా తో పాటు జగనన్న లే అవుట్ భూముల కొనుగోలు లోనూ ఆ భూమి చదును లో బారీ అక్రమాలు జరిగినా మాలేపాటి ఎక్కడా ప్రశ్నించిన దాఖలాలు లేవు. అలానే కావలిలో వైసీపీ చేసే అరాచకాలను ఎక్కడా ప్రశ్నించిన దాఖలాలు లేవు.దీంతో వైసీపీ పైన ఎంత వ్యతిరేకత ఉన్నా ప్రశ్నించాల్సిన ప్రతిపక్ష పార్టీ చతికలపడటంతో కావలిలో వైసీపీ తో ఏమైనా మ్యాచ్ ఫిక్సింగ్ జరుగుతుందా అన్న అనుమానాలను రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికైనా చంద్రబాబు కావలి నియోజకవర్గం పై దృష్టి సారించి పరిస్థితిని చక్కదిద్ది ధీటైన అభ్యర్థిని రంగంలో దించి ప్రయత్నం చేసి కావలి అసెంబ్లీ స్థానం కోల్పోకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

## ప్లాస్టిక్ నిషేధిద్దాం: పర్యావరణం కాపాడుకుందాం




బాపట్ల జిల్లా ప్రజా పాలన ప్రతినిధి: ప్లాస్టిక్ నిషేధం పర్యావరణాన్ని కాపాడుకుందామని కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లుపోలీసు రావు అన్నారు.గురువారం కర్లపాలెం స్థానిక ఐలాండ్ సెంటర్ వద్ద ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ. జన విజ్ఞాన వేదిక సంయుక్తంగా ప్లాస్టిక్ నిషేధం మీద అవగాహన మరియు ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ ఎం.పరమానంద కుమార్ అధ్యక్షత వహించగా పోలీస్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీసు రావు మాట్లాడుతూ భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్లాస్టిక్ నిషేధము ఎంతైనా అవసరమని అన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని తోపాటుగా కొన్ని రకాల ప్లాస్టిక్ నిషేధానికి కేంద్ర ప్రభుత్వం రేపటినుండి రద్దు చేసిన ప్లాస్టిక్ రకాలను అందరూ వాడకుండా సహకరించాలని, ఆరోగ్యమైన సమాజం కొరకు అందరు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షులు పి.ధనుంజయ రావు .బిజెపి జిల్లా కార్యదర్శి ఆట్లవెంకట కృష్ణారెడ్డి ఉపాధ్యాయులు మున్వర్ భాష .అక్రమ గోరి.ఎన్ సిస్ విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

## ఏ ఏ ఓ గా పదోన్నతి పొందిన పిటి మారయ్యకు ఘనవీడ్కోలు



గోకవరం ప్రజాపాలన ప్రతినిధి జూన్ 30: జీవితబీమా సంస్థ గోకవరం బ్రాంచ్ మేనేజర్ కె విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఏఏ ఓ గా పదోన్నతపై ఎలమంచిలి బ్రాంచ్ కి వెళ్తున్న పి టి మారయ్యకు ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్, ఆఫీస్ సిబ్బంది, ఏజెంట్లు మాట్లాడుతూ 1995వ సంవత్సరంలో భారత జీవిత భీమా సంస్థలో సాధారణ ఉద్యోగిగా సంస్థలో అడుగుపెట్టి అనతి కాలంలోనే అసిస్టెంట్ గా, హెచ్ జి ఏ గా గోకవరం బ్రాంచిలో సంస్థకు విశేష సేవలు అందించడమే కాకుండా, ఎస్సీ ఎస్టీ ఐ సి ఈ యు యూనియన్ బేస్ యూనిట్ సెక్రటరీ పరంగా ఎవరికి ఏ సమస్య వచ్చినా నేను ఉన్నాను అని ఏజెంట్లకు, తోటి ఆఫీస్ సిబ్బందికి,అధికారులకు తలలో నాలుకల ఉంటూ గోకవరం బ్రాంచ్ ని రాజమండ్రి డివిజన్ లోనే ఉన్నతమైన బ్రాంచీగా తీర్చిదిద్దంలో పి టి మారయ్య విశేషంగా కృషి చేశారని తెలియజేశారు. ఈ సందర్భంగా పిటి మరయ్య ను సీనియర్ ఎల్ఐసి ఏజెంట్ నాగారపు నాగరాజు, గోలి బాబ్జి,మెప్పె ల్లి జయరాజు పూలదండలతో దుశ్శాలువతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ బి యమ్ ఎలిపే శ్రీనివాస్, ఏవో జిన్నా బాబు, ఆఫీస్ సిబ్బంది, ఎల్ఐసి ఏజెంట్లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి: మండల జనసేన నాయకుడు ఎస్ఎంకే నాయుడు



కారంపూడి... జూన్30..ప్రజాపాలన... ప్రతినిధి :సత్యసాయి జిల్లాలో మహిళా కూలీల సజీవ దహనం హృదయ విదారకం అని మాచర్ల నియోజకవర్గం. కారంపూడి మండలం జనసేన నాయకులు ఎస్ఎంకే నాయుడు అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ హై టెన్షన్ వైరులు తెగిపడి అయిదుగురు మహిళా కూలీలు సజీవ దహనం అయిన ఘటన తీవ్ర ఆవేదన కలిగించింది.రెక్కల కష్టం మీద బతికే ఆ కూలీల కుటుంబాలలో చోటు చేసుకున్న హృదయ విదారకమైన విషాదం అనీ కుటుంబాలకు నా తరపున, జనసేన పక్షాన ప్రగాఢ సానుభూతి బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.అనీ వాతావరణం ప్రతికూలంగా ఉన్న సమయంలో అప్పుడప్పుడు విద్యుత్ వైర్లు తెగిపడడం చూస్తూనే ఉంటాం.. మరి వాతావరణం సాధారణంగా ఉన్న ఈ రోజున హై టెన్షన్ తీగ తెగిపడడం విద్యుత్ ఛార్జీలు పెంచడం మీద చూపించే శ్రద్ధను విద్యుత్ లైన్ల నిర్వహణపై కూడా చూపాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాను. అనేక ప్రాంతాల్లో విద్యుత్ స్తంబాలు ఒరిగిపోయి ఉంటున్నాయి.అలాగే జనావాసాల మీదుగా ప్రమాదకరంగా విద్యుత్ తీగలు వేలాడుతున్నా పట్టించుకోవడం లేదు.ప్రభుత్వ నిర్లక్ష్య ఫలితమే ఈ రోజు నిండు ప్రాణాలు పోయాయి అని గుర్తుంచుకోవాలి. తాడిమర్రి దగ్గర చోటుచేసుకున్న దుర్ఘటనపై నిపుణులతో విచారణ జరిపించాలి. కారంపూడి జనసేన నాయకులు ఎస్ ఎం కె నాయుడు అన్నారు.

## బాదుడే బాదుడు



కావలి జూన్ 30 ప్రజాపాలన ప్రతీనిధి :పట్టణంలోని 31వ వార్డు ఇంచార్జ్ మంచాల ప్రసాద్ ,వార్డు అధ్యక్షులు హరిబాబు ,దామా మాల్యాద్రి ఆధ్వర్యంలో గురువారం వైకుంఠపురంలో బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించి ప్రభుత్వం ప్రజలను ఏవిధంగా మోసం చేస్తున్న విధానాన్ని వివరించారు. వారి వెంట నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు

## బాలీవుడ్ లో హీరోగా ఎంట్రీ ఇస్తున్న 'ఖైదీ' విలన్..!

కోలీవుడ్ టాలెంటెడ్ యాక్టర్ అర్జున్ దాస్ బాలీవుడ్ లో ఎంట్రీ ఇవ్వడానికి రెడీ అయ్యారు. 'పెరుమాన్' అనే తమిళ చిత్రంతో ఇండస్ట్రీలో అడుగుపెట్టిన అర్జున్.. తన వాయిస్ తో అందరి దృష్టిలో పడ్డాడు. ఆ తర్వాత తెలుగులో 'ఆక్సిజన్' సినిమాలో నటించాడు.లైఫ్ టైం సెటిల్మెంట్ అంటూ 'ఖైదీ' చిత్రంలో అద్భుతమైన నటన కనబరిచి మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు దాన్. 'అంధకారం' మూవీతో ఆకట్టుకున్న అర్జున్ దాస్.. 'మాస్టర్' సినిమాలో తన యాక్టింగ్ తో అదరగొట్టాడు.రీసెంట్ గా వచ్చిన 'విక్రమ్' చిత్రంలోనూ మెరిసాడు. తెలుగు తమిళ ప్రేక్షకులను అలరించిన విలక్షణ నటుడు.. ఇప్పుడు స్ట్రెయిట్ హిందీ సినిమాతో బాలీవుడ్ లో అడుగుపెట్టబోతున్నారు. ఈ విషయాన్ని అర్జున్ ధృవీకరించారు. 2017లో మలయాళంలో సూపర్ హిట్ అయిన 'అంగమలై డైరీస్' అనే క్రైం డ్రామాని హిందీలో రీమేక్ చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఇందులో అర్జున్ దాన్ ప్రధాన పాత్ర పోషించనున్నారు. 'ఎంగిర కరుప్పుదురై' ఫేమ్ మధుమిత సుందరరామన్ ఈ రీమేక్ కు దర్శకత్వం వహించనున్నారు. ఇది దర్శకుడుకి హిందీ డెబ్యూ మూవీ కావడం గమనార్హం. అబండన్షియా ఎంటర్టైన్మెంట్ లో ఈ చిత్రం రూపొందనుంది. అబండన్షియా ఎంటర్టైన్మెంట్ ప్రస్తుతం అక్షయ్ కుమార్ హీరోగా 'సూరరై పోట్రు' హిందీ రీమేక్ ను సూర్య తో కలిసి నిర్మిస్తున్నారు. ఈ క్రమంలో అర్జున్ దాస్ ను బాలీవుడ్ కు పరిచయం చేయబోతున్నారు. ఇకపోతే అర్జున్ దాస్ ప్రస్తుతం 'అనీతి' మరియు 'కుంకి 2' వంటి తమిళ చిత్రాల్లో నటిస్తున్నాడు. అలానే లోకేష్ కనగరాజ్ తెరకెక్కించనున్న 'ఖైదీ 2' సినిమాలోనూ భాగం కానున్నాడు. ఇక ఆలస్యమవుతూ వస్తోన్న విక్రమ్ 'ధ్రువ నక్షత్రం' చిత్రంలోనూ అర్జున్ కీలక పాత్ర పోషించారు. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో అర్జున్ దాస్ ప్రధాన పాత్రలో 'కప్పెల' తెలుగు రీమేక్ ను గతేడాది లాంచ్ చేశారు. అయితే ఆ తర్వాత దీనికి సంబంధించిన ఎలాంటి అప్డేట్ బయటకు రాలేదు. అసలు ఈ ప్రాజెక్ట్ ఉందా లేదా అనే దానిపై ఎలాంటి సమాచారం లేదు.



## అలియా-రణబీర్ పై ఇదేం బ్యాటింగ్ బాస్!



రణబీర్ కపూర్–అలియాభట్ తల్లిదండ్రులు కాబోతున్న మాట వాస్తవం. అలియా గర్భం దాల్చిన విషయాన్ని.. ఆసుపత్రిలో స్కానింగ్ రిపోర్ట్ ని సైతం మీడియాకి నేరుగా లీక్ చేసింది. తొమ్మిది నెలలకు అలియా పండంటి పాపాయికి జన్మనిస్తుంది. కపూర్ ఇంట వారసుడో? వారసురాలో? ఎవరో ఒకరు వస్తారు. కానీ ప్రస్తుతం సోషల్ మీడియాఓ ప్రచారం చూస్తేంటే! మాత్రం మరీ టూమచ్ గానే అనిపిస్తుంది. అవును.ఈ దంపతులకి కవల పిల్లలు పడుతున్నారని...ఇద్దరు ఆడపిల్లలు అని కొందరంటుంటే...కాదుకాదు రాక్ స్టార్ లా ఉండే మగ పిల్లలు అంటూ మరికొంత మంది డిస్కషన్ పెట్టడం ఆశ్చర్యకరం. దానికి జ్యోతిష్యులు కూడా తోడవుతున్నారు.ఓజ్యోతిష్యుడు ఇద్దరు మగ పిల్లలు పుడుతారని..వారు జీవితంలో ఎంతో గొప్ప వారు అవుతారని లింగ బేధం లేకుండా ఆ దంపతులకు పుట్టే బిడ్డలు ఉన్నత స్థానాల్లో ఉంటారని సోషల్ మీడియా సహా వెబ్ మీడియాలో తెగ ప్రచారం సాగుతోంది.ఇంకొంత మంది పండితులు ఒకే ఒక్క ఆడపిల్ల పుడుతుందని.. ఆ పాపాయి రిషీ కపూర్ పోలికల్ని పోలి ఉంటుందని అంచనా వేయడం మొదలుపెట్టారు. ఇలా ఎవరి ఊహాకి అందిన కథనాలు వాళ్లు ప్రచారం చేయడం హాట్ టాపిక్ గా మారింది. ఇటీవలి కాలంలో ఏ సెలబ్రిటీ గర్భం దాల్చినా ఇలాంటి ప్రచారం తెరపైకి రాలేదు. తొలిసారి ఇద్దరు సెలబ్రిటీలే కావడంతోనే ఈరకమైన ప్రచారానికి ఆజ్యం పోసినట్లు అయింది.ఇంతకు ముందు కాజల్ అగర్వాల్..ప్రణీత ఇద్దరు బిడ్డలకి జన్మనిచ్చారు. వాళ్ల విషయంలో ఇలాంటి విశ్లేషణలు గర్భంతో ఉన్న తొమ్మిది నెలల సమయంలో ఏనాడు రాలేదు. కానీ అలియాభట్–రణబీర్ పై మాత్రం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టి మరీ కథనాలు అల్లడం ఆసక్తికరంగా మారింది. మరి ఈ కథనాలపై ఈ జంట రియాక్షన్ ఎలా ఉంటుందో చూడాలి.సాధారణంగా గర్భం దాల్చిన విషయాన్నే పెద్దగా ఎవరూ పబ్లిక్ చేయరు. వీలైనంత వరకూ గోప్యంగా ఉంచడానికి ప్రయత్నిస్తారు. కానీ అలియా–రణబీర్ మాత్రం అంతా ఓపెన్ గానే చెప్పేస్తున్నారు. ఇక బిడ్డ పుడితే ఇంకెంత హడావుడి చేస్తారో. ప్రస్తుతం అలియాభట్ ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుంది. తల్లిదండ్రుల సమక్షంలోనే ఉన్నట్లు తెలుస్తోంది.

## రూమర్స్ పై గట్టి కౌంటర్ ఇచ్చిన నాని "దసరా" డైరెక్టర్!



న్యాచురల్ స్టార్ నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం లో తెరకెక్కుతున్న తాజా చిత్రం దసరా. ఈ చిత్రం నుండి విడుదల అయిన ప్రచార చిత్రాలకి ప్రేక్షకుల నుండి, అభిమానుల నుండి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం లో నాని లుక్ కి మాస్ ప్రేక్షకుల నుండి ప్రశంశల వచ్చాయి. అయితే ఈ చిత్రం షూటింగ్ పై వస్తున్న పుకార్ల విషయం లో డైరెక్టర్ శ్రీకాంత్ గట్టి కౌంటర్ ఇచ్చారు.ఈ సినిమా ఇప్పటికే 30 శాతం షూటింగ్ కూడా పూర్తి చేసుకుంది. బడ్జెట్ సమస్యల కారణంగా ఈ సినిమా షూటింగ్ ఆగిపోయిందని, త్వరలో సెట్స్ పైకి వెళ్లనుందని గత కొన్ని వారాలుగా పుకార్లు వినిపిస్తున్నాయి. అన్ని పుకార్లను కొట్టివేస్తూ, బడ్జెట్ సమస్యల కారణంగా సినిమా ఆగిపోయిందని ట్వీట్ చేసిన అభిమానికి దర్శకుడు గట్టిగానే సమాధానం ఇచ్చాడు. సుధాకర్ చెరుకూరి దసరాను అత్యంత భారీ బడ్జెట్తో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. నాని తన కెరీర్లో తొలిసారిగా తెలంగాణ ఆధారిత లోకల్ క్యారెక్టర్లో కనిపించనున్నాడు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

## నాగ్ తో సెంచరీ కొట్టించబోతున్న దర్శకేంద్రుడు



టాలీవుడ్ కింగ్ నాగార్జున సినిమా ల సంఖ్య సెంచరీకి దగ్గర పడ్డాయి. ఆయన అభిమానుల లెక్క ప్రకారం ఇప్పటికే నాగార్జున వంద సినిమాలు అయ్యాయి. కాని కొన్ని గెస్ట్ రోల్స్ చేసిన సినిమా లను తీసివేస్తే నాగార్జున సినిమాల లెక్క ఇంకా వంద కాలేదు. కొన్నాళ్ల క్రితం నాగార్జున తన లెక్కలో వందవ సినిమా కు ఇంకా సమయం ఉందని చెప్పుకొచ్చాడు. మళ్లీ నాగార్జున వందవ సినిమా యొక్క వార్తలు ప్రారంభం అయ్యాయి. ప్రస్తుతం ప్రవీణ్ సత్తార్ దర్శకత్వంలో 'ది ఘోస్ట్' సినిమా లో నటిస్తున్నాడు. ఆ తర్వాత నటించబోతున్న సినిమాలకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయి. ఇదే సమయంలో నాగార్జున వందవ సినిమా గా రాఘవేంద్రరావు దర్శకత్వంలో సినిమా ఉంటుంది అంటూ మీడియా వర్గాల్లో మరియు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.గతంలో నాగార్జున మరియు రాఘవేంద్ర రావు ల కాంబినేషన్ లో అన్నమయ్య మరియు శ్రీరామదాసు సినిమాలు వచ్చాయి. ఆ రెండు సినిమాలు భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు నాగార్జున సినీ కెరీర్ లో నిలిచి పోయే సినిమా లుగా అవి పేరు దక్కించుకున్నాయి. అలాంటి మరో సినిమా ను నాగార్జున వందవ సినిమా గా చేయాలనే ఆలోచనలో ఉన్నట్లుగా సమాచారం అందుతోంది.వంద సినిమాలకు పైగా దర్శకత్వం వహించిన దర్శకుడు రాఘవేంద్రరావు ఈ మధ్య కాలంలో చేసిన సినిమాలన్నీ ఫ్లాప్ అవుతుండటంతో దర్శకత్వంకు దూరంగా ఉన్నాడు. నిర్మాణంలో ఉన్న రాఘవేంద్ర రావు మరోసారి మెగా ఫోన్ పట్టి నాగార్జున తో వందవ సినిమా ను చేయించబోతున్నట్లుగా అక్కినేని ఫ్యాన్స్ లో చర్చ జరుగుతోంది.నాగార్జున కూడా ఈమద్య కాలంలో కాస్త డల్ అయ్యాడు. ఆయన సినిమాలు బాక్సాఫీస్ వద్ద మునుపటి మాదిరిగా ఓ రేంజ్ లో వసూళ్లను దక్కించుకోలేక పోతున్నాయి. అందుకే వందవ సినిమా తో తన పూర్వ వైభవం కి రావాలని నాగార్జున కోరుకుంటున్నాడు.అందుకే ఆ బాధ్యత ను రాఘవేంద్ర రావు కు అప్పగించే అవకాశాలు ఉన్నాయి అంటున్నారు. ఈ విషయమై క్లారిటీ రావాలంటే వచ్చే ఏడాది వరకు ఆగాల్సిందేనేమో.

## పాన్ ఇండియా స్టార్లతో శంకర్ కంబ్యాక్?



స్టార్ డైరెక్టర్ శంకర్ గత కొంతకాలంగా ఆశించిన స్థాయి విజయాలను చూడలేకపోతున్న సంగతి తెలిసిందే. పరిమితిని మించి అధిక బడ్జెట్ల వల్ల ఐ – 2.0 చిత్రాలు కాస్ట్ ఫెయిల్యూర్స్ గా మారడంతో భారీ వసూళ్లను సాధించినా కానీ నష్టాలు తప్పలేదు. అయితే ఇప్పుడు అతడు గాడిన పడాలంటే ఏం చేయాలో అది చేస్తున్నారనే చెప్పాలి. ప్రస్తుతం కమల్ హాసన్ కథానాయకుడిగా భారతీయుడు 2 తో పాటు రామ్ చరణ్ హీరోగా ఆర్.సి 15 చిత్రాలను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాల తర్వాత కూడా అతడు కేజీఎఫ్ స్టార్ యశ్ తో భారీ పాన్ ఇండియా చిత్రానికి పని చేస్తారని కథనాలొస్తున్నాయి. అంటే అతడు వరుసగా పాన్ ఇండియా హీరోలతో సత్తా చాటేందుకు ఉత్కంఠగా ఉన్నాడు. దానికోసం కఠోరంగా శ్రమిస్తున్నాడు. విశ్వనటుడు కమల్ హాసన్ 'విక్రమ్' లాంటి మాస్ థ్రిల్లర్ తో మాసివ్ హిట్ అందుకుని ఇప్పుడు శంకర్ తో భారతీయుడు 2 ని పూర్తి చేయాలని ఉవ్విళ్లూరుతున్నారు. ఇది శంకర్ కి పెద్ద ప్లస్ కానుంది. అతడు కంబ్యాక్ అయ్యేందుకు ఈ ప్రాజెక్ట్ సహకరిస్తుందనడంలో సందేహం లేదు. ఇకపోతే ప్రస్తుత పాన్ ఇండియా ట్రెండ్ లో భారతీయుడు 2 వెయ్యి కోట్ల క్లబ్ లో నిలిచేంత గొప్ప కంటెంట్ తో వస్తోందా? అన్నదే వేచి చూడాలి. అలాగే సమకాలీన రాజకీయ అంశాలను మేళవించి సోషియో పొలిటికల్ డ్రామాతో చరణ్ ఆర్.సి 15 ని శంకర్ తెరకెక్కిస్తున్నారు. ఆర్.ఆర్.ఆర్ తో చరణ్ కూడా వెయ్యి కోట్ల క్లబ్ హీరోగా పాన్ ఇండియా స్టార్ గా తనని తాను ఆవిష్కరించుకున్నారు. ఈ క్రేజ్ శంకర్ సినిమాకి ప్లస్ కానుంది. ఆర్.సి 15కి బజ్ తెచ్చేందుకు శంకర్ కి అవకాశం ఉంది. వరుసగా ఈ రెండు చిత్రాలతో విజయాలు అందుకుంటే దేశంలోనే దమ్మున్న దర్శకుడిగా శంకర్ మరోసారి చర్చల్లోకొస్తారు. యశ్ తో ఎంతవరకూ వచ్చింది? కమల్ హాసన్ .. చరణ్ ల తర్వాత మరో పాన్ ఇండియా స్టార్ యశ్ తో సినిమా చేయాలన్నది శంకర్ ప్లాన్. కానీ ఇది ఇంకా పుకార్ల దశలోనే ఉంది. యష్ తన తదుపరి సినిమా విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడు. ఇటీవల అతడు తన కుటుంబంతో గడపడానికి వెకేషన్ కి వెళ్లాడు. వెకేషన్కు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నాడు. తదుపరి కెజిఎఫ్ స్టార యష్ దర్శకుడు నర్తన్ తదుపరి చిత్రంలో నటించే అవకాశం ఉందని పుకార్లు వినిపిస్తున్నాయి. ఇందులో యష్ నేవీ ఆఫీసర్ పాత్రను పోషిస్తాడు. ఈ భారీ బడ్జెట్ కన్నడ చిత్రాన్ని ఆయన అభిమానుల కోసం ఇతర భాషల్లోకి కూడా డబ్ చేయనున్నారు. దర్శకహీరోలు ఇరువురూ కలిసి చాలా సార్లు కనిపించారు కానీ ఇంకా ఈ ప్రాజెక్ట్ పై ఏదీ ధృవీకరించలేదు. కథానాయికగా నటించేందుకు పూజా హెగ్డేని సంప్రదించినట్లు సమాచారం. శంకర్ తో యష్ పాన్ ఇండియా సినిమా ఇంకా కన్ఫామ్ కాలేదు. కానీ అందుకు ఆస్కారం లేకపోలేదు. శంకర్ ప్రస్తుతం రామ్ చరణ్ ప్రాజెక్ట్ తో పాటు భారతీయుడు 2తో బిజీగా ఉన్నారు. యష్.. శంకర్ ఎవరికి వారు బిజీ బిజీ. అందుకే ప్రస్తుత ప్రాజెక్ట్ లను పూర్తి చేసిన తర్వాత కలిసి పని చేసేందుకు ఆస్కారం ఉందని టాక్ వినిపిస్తోంది. మరోవైపు అగ్ర నిర్మాత దిల్ రాజు యశ్ కోసం 100 కోట్ల బడ్జెట్ తో ద్విభాషా చిత్రానికి ఆఫర్ చేసినట్లు గతంలో వార్తలు వచ్చాయి. శంకర్ తో యశ్ ని కలిపేది కూడా ఆయనేనన్న టాక్ ఉంది. అయితే ఈ పుకార్ల అన్నిటిపైనా యశ్ అధికారికంగా స్పందించాల్సి ఉంటుంది. ఆసక్తికరంగా కేజీఎఫ్ దర్శకుడు ప్రశాంత్ నీల్ ఎట్టకేలకు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మూడవ పార్ట్ ఉంటుందని అనడం వేడెక్కించింది. మూడో భాగం తెరకెక్కిస్తామని.. అయితే ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చడానికి కొంత సమయం పడుతుందని ఆయన ధృవీకరించారు. "చాప్టర్ 3 వచ్చే అవకాశం ఉంది. అది కూడా బలవంతం వల్ల వస్తుంది. ప్రజలు కేజీఎఫ్ ప్రపంచాన్ని ఇష్టపడ్డారు. వారు ఆ పాత్రను ఇష్టపడ్డారు. అందుకే దానిని వేం కొనసాగించబోతున్నాం. ఈ విషయంలో మాకు చాలా కాలం గా ఆలోచన ఉంది. కానీ ఇప్పటికి మేం పెద్ద విరామం తీసుకోవాలనుకుంటున్నాము. మూడో భాగం కోసం మళ్లీ వస్తాం" అని అన్నాడు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com